



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## పల్నాడులో
# జననేతకు అఖండ స్వాగతం





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సిఎం పర్యటన ఉన్నదని జే ఎన్ టి యు పరీక్షలు వాయిదా వేయటం ఏమిటి? పిచ్చి పీక్స్‌కి వెళ్లింది అనటానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# పేదలందర్నీ సంపన్నులను చేయటమే నా ధ్యేయం

## సత్తెనపల్లి సభలో చంద్రబాబు వెల్లడి



**పల్నాటి పులి కోడెలను వేధించి ప్రాణాలు తీశారు**

**వివేకా హత్యపై సొంత చెల్లి వ్యాఖ్యలకు జగన్ సమాధానం చెప్పాలి**

**జగన్ నొక్కేది ఉత్తుత్తి బటన్.. చంద్రబాబు సభకు భారీ స్పందన**

**జనసంద్రంగా మారిన సత్తెనపల్లి రహదారులు**

పేదలను అందరినీ సంపన్నులను చేయటమే నా లక్ష్యం. అందుకోసం సంపద సృష్టిస్తా. దానిని పేదలకు పంచుతా అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి సత్తెనపల్లిలో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. అంతకు ముందు నియోజకవర్గ పరిధిలోని పెదమక్కెన గ్రామం నుంచి సత్తెనపల్లి వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో తో రహదారులన్నీ జనసంద్రంగా మారాయి. నియోజకవర్గ ప్రారంభంలో పెదమక్కెన వద్ద మహిళలు మంగళహారతులతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. రహదారులన్నీ జనంతో కిక్కిరిసి పోవటంతో రోడ్ షో ముందుకు సాగేందుకు గంటలకొద్దీ సమయం పట్టింది. అనంతరం VIIలో

# మోటార్లకు మీటర్లు బిగిస్తే పగులగొట్టండి

## రైతులకు నారా లోకేష్ పిలుపు

**ఉచిత విద్యుత్ రైతుల హక్కు**

**రైతులకు అండగా టిడిపి పోరాడుతుంది**

**ఒక్కో రైతుపై రూ. 2.50 లక్షల అప్పు**

**పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం**

**మంత్రాలయం రైతులతో లోకేష్ ముఖాముఖి**



వ్యవసాయ పంపుసెట్ లకు మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఆ రైతులకు టిడిపి మీకు అండగా పోరాడుతుంది అని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం మంత్రాలయం నియోజకవర్గం లచ్చుమర్రి క్రాస్ వద్ద రైతులతో ముఖాముఖి సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానం ఇచ్చారు. ఉచిత విద్యుత్ అనేది రైతుల హక్కు. ఆ హక్కుని హరిస్తూ జగన్ రైతుల మోటర్లకి మీటర్లు బిగిస్తు న్నాడు జగన్ అని లోకేష్ విమర్శించారు. పాదయాత్ర ద్వారా రైతులు పడుతున్న కష్టాలు నేరుగా తెలుసుకున్నాను. వ్యవసాయ పనులు లేక గుంటూరు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి పనులు చేసుకుంటున్నారు. వాళ్ళతో మాట్లాడిన తరువాత వారి బాధలు తెలుసుకొని కన్నీళ్లు IIIలో

**చంద్రన్న పాలనలోనే విద్యార్థులకు న్యాయం: నిమ్మల రామానాయుడు** 10లో

**పేర్లు మార్చి బటన్‌ల నొక్కుడు జగన్‌కు అలవాటు: పీతల సుజాత** 3లో




సమ్మెవేందయ్యా, నేను మంత్రినే దార్లో చిన్న గొడవయ్యి, కోపమొచ్చి చొక్కా తీసి అవతల పారేసా!

# ముస్లిం ప్రార్థన మందిరాల రక్షణకు ప్రత్యేక చట్టం

## మైనారిటీల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు హామీ

**ముస్లింలకూ సబ్ ప్లాన్ అమలు యోచన**

**2047 నాటికి పేదల్ని ధనికుల్ని చేసే లక్ష్యంతో ప్రణాళిక**

**గుంటూరు జిల్లాలో ఉర్దూ యునివర్సిటి శాఖ ఏర్పాటుకు కృషి**

**అధికారంలోకి రాగానే పాత పద్ధతిలోనే దుల్హన్ పథకం అమలు**

**ముస్లిం మైనారిటీలకు ఎక్కడా ఇబ్బంది రానివ్వను**




ముస్లింల ప్రార్థనామందిరాలపై దాడులకు సంబంధించి అవసరమైతే ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలపై దాడులు జరిగాయా? ఈ దుర్మార్గుడు రాబట్టే మీకు ఇన్ని కష్టాలు. అవసరమైతే ముస్లింలకు కూడా సబ్ ప్లాన్ తీసుకొస్తాం. మీరు చెప్పినవి నేను చేస్తాను. నేను చెప్పింది మీరు ప్రజలకు చెప్పండి, మీవాళ్లకు చెప్పండి. రేపు జరిగేఎన్నికలలో మైనారిటీ సోదరులు టీడీపీని నిండు మనసుతో ఆశీర్వదించాలని తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం పల్నాడుజిల్లా పెదకూరపాడు నియో జకవర్గం ధరణి కోటలో మైనారిటీలతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ దేశానికే ఆదర్శంగా ఉండేలా పి-4 తీసుకురావాల ని ఆలోచిస్తున్నాను. పేదప్రజల్ని ఆదుకోవడానికి ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, ప్రజలభాగస్వామ్యంతో పేదరికాన్ని రూపుమాపడమే పి-4. 2047 నాటికి, మనదేశం వందేళ్ల స్వాతంత్ర దినోత్సవం జరుపుకునే నాటికి పేదవాళ్లను ధనికుల్ని చేయడమే IIలో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 81 వ రోజు
## 26-04-2023

### మాధవరం, మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం (కర్నూలు జిల్లా).
### ఎత్తిపోతల పథకాలకు కరెంటు బిల్లులు కట్టలేని దద్దమ్మ ప్రాజెక్టులు కడతాడా?!

ఈరోజు కోసిగి శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. కోసిగికి చెందిన 20మంది వలసకూలీలు గుంటూరువెళ్లి మిర్చి కోత పనులు చేసుకొని ఒక వాహనంలో తిరిగివస్తుండగా, వారిని పలకరించాను. స్థానికంగా పనుల్లేక 3నెలలు పనులకోసం గుంటూరు వెళ్లి వస్తున్నామని వారు చెప్పడంతో నాకు కన్నీళ్లు వచ్చాయి. కూలీపనుల కోసం 400 కిలోమీటర్లు వెళ్లాల్సి రావడం బాధాకరం. కాసిన్ని నీళ్లందిస్తే బంగారం పండించే సత్తా ఇక్కడి రైతులకు ఉంది. అప్పుడు అక్కాచెల్లెళ్లు పనులకోసం వందలాది కిలోమీటర్లు వెళ్లాల్సిన అవసరం కూడా ఉండదు. పాదయాత్ర దారిలో పాడుబడి ఉన్న గురురాఘవేంద్ర బసలదొడ్డి ఎత్తిపోతల పథకాన్ని చూశాను. ఇక్కడి మోటార్లను కూడా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తమ చేపలచెరువుల కోసం లాక్కొని వెళ్లిపోయారని రైతులు చెబుతుంటే బాధేసింది. తుంగభద్ర ఎల్ఎల్ సి ద్వారా సాగునీరు సరిగా అందని 51వేల ఎకరాల ఆయకట్టు రైతులకోసం గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలో 9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించాం. ఈ పథకాలకు సంబంధించి విద్యుత్, నిర్వహణ బిల్లులు రూ.134 కోట్లను చెల్లించకలేక వైసిపి ప్రభుత్వం పాడుబెట్టింది. ప్రభుత్వం ఈ కొద్దిపాటి నిధులు అందజేస్తే వేలాదిమంది రైతులు, రైతు కూలీల కష్టాలు తీర్చవచ్చు. కరెంటు బిల్లులు కట్టలేని చేతగాని దద్దమ్మ జగన్... రాయలసీమలో ప్రాజెక్టులు కట్టి నీళ్లిస్తానంటే ఎవరు నమ్ముతారు? లచ్చుమర్రి క్రాస్ వద్ద రైతులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నాను. చింతకుంటకు చెందిన రామయ్య తమ గోడు విన్పిస్తూ... 2 ఎకరాల్లో పత్తి, ఎకరాలో మిర్చి నాటాను. ట్రాన్స్ ఫార్మర్ కావాలంటే ఆఫీసుల చుట్టూ ఏడాదంతా తిరగాల్సి వస్తోంది. చెడిపోయిన మోటార్లు బాగుచేయాలన్నా రూ.10 వేలవుతోంది. ఎకరాకు మందు కొట్టాలంటే రూ.3 వేలవుతోంది. బ్యాంకుల్లో బంగారం పెట్టి రుణం తెచ్చుకున్నాం. అప్పుల ఒత్తిడి తట్టుకోలేక రెండెకరాలు బేరం పెట్టాను. ఈ బాధలు తట్టుకోలేక చనిపోవాలనిపిస్తోందని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. వెంకటరెడ్డి అనే కౌలు రైతు మాట్లాడుతూ... 8 ఎకరాల్లో పత్తిపంట వేస్తే రూ.3లక్షల నష్టం వచ్చిందని తెలిపాడు. మాలపల్లికి చెందిన చంద్ర తమ కష్టాలను తెలియజేస్తూ... నేను గతంలో 10 ఎకరాలు మిర్చి వేస్తే తెగుళ్లతో నష్టం వచ్చింది. ఈ ఏడాది 4 ఎకరాలే నాటాను. నల్లిదోమ, పచ్చదోమతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మందుల రేట్లు భారీగా పెరిగాయి. మిర్చి అమ్ముకోవాలంటే 400కి.మీ దూరాన గుంటూరు లేదా బళ్లారి తాలూకాకు వెళ్లాల్సి వస్తోందని వాపోయాడు. పెద్దకడుబూరుకు చెందిన మల్లిఖార్జున మాట్లాడుతూ... గతంలో సబ్సిడీపై పశువుల మేత ఇచ్చేవారు. ఇప్పుడు ట్రక్కు రూ.10వేలు పెట్టి కొనాల్సి వస్తోందని చెప్పాడు. కోసిగి శివార్లలో మోహన్, శ్రీరామ్ రైతుల బొప్పాయిపంటను పరిశీలించాను. చెరో నాలుగు ఎకరాలు పొట్టి బొప్పాయి వేస్తే, ఒక్కొక్కరికి రూ.8లక్షలు నష్టం వచ్చింది. ఇటీవల ఈదురుగాలులు, అకాలవర్షాలకు చెట్లు దెబ్బతిని, కాయలు నేల రాలాయి. దెబ్బతిన్న పంటను పరిశీలించాలని అధికారులను కోరితే...పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తెండి రాస్తామంటున్నారు. పంట పరిశీలించకుండా నష్టం ఎలా అంచనా వేస్తారని అడిగితే ఇష్టమైతే మేం అడిగిన వివరాలు తీసుకురండి. లేకపోతే మానుకోండని సమాధానమిచ్చారని రైతులు ఆవేదన చెందారు. డి.బెళగల్ వద్ద మిర్చిరైతు కద్రియ్యను కలిశాను. అన్నదమ్ములం కలిసి 5ఎకరాల మిర్చిపంట వేశాం. రూ.10 లక్షల పెట్టుబడి అయితే రూ.2లక్షల దిగుబడి వచ్చింది. నల్లితెగులు పడి పంట నాశనమైందని చెప్పాడు. పులిమీద పుట్రలా ఇప్పుడు కరెంటోళ్లు వచ్చి మోటార్లకు మీటర్లు పెడతామంటున్నారని వాపోయాడు. లచ్చుమర్రి సమీపంలో తలారి హుస్సేన్ అనే రైతు పొలానికి వెళ్లి ఆయన కష్టాలు తెలుసుకున్నాను. 3ఎకరాల్లో మిర్చి, టమోటా పంటలు వేస్తే రూ. 3లక్షల నష్టం వచ్చింది. టమోటా కాయసైజు చిన్నగా ఉండి రేటు రాకపోవడంతో పంటను చేలోనే వదిలేశానని చెప్పాడు. పాదయాత్ర సమయంలో తనను గెలిపిస్తే రూ.3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి, గిట్టుబాటు ధర కల్పిస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక ముఖం చాటేశాడు. రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికే నేను యువగళం పాదయాత్రను ప్రారంభించాను. మీ అందరి ఆశీస్సులతో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని నేను మాట ఇస్తున్నాను.


Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

టీడీపీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర వివరాలు:
ఇప్పటి వరకు నడిచిన దూరం 1046.1 కి.మీ.
ఈరోజు నడిచిన దూరం 15.5 కి.మీ.
82వ రోజు (27-4-2023)
యువగళం వివరాలు:
మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం (కర్నూలు జిల్లా):

ఉదయం
7.00 : మాధవరం శివారు విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం.
7.30 : మాధవరంలో స్థానికులతో మాటామంతీ.
7.40 : రాయచూర్ సర్కిల్ లో స్థానికులతో సమావేశం.
9.20 : చెట్నిహాల్లిలో స్థానికులతో సమావేశం.
11.30 : మంత్రాలయం హెూటల్ అబోడ్ వద్ద బిసిలతో ముఖాముఖి.
12.30 : మంత్రాలయం హెూటల్ అబోడ్ వద్ద భోజన విరామం.

సాయంత్రం
4.00 : మంత్రాలయం హెూటల్ అబోడ్ వద్ద నుంచి పాదయాత్ర కొనసాగింపు.
4.30 : మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయంలో పూజలు.
6.00 : మంత్రాలయం శివారు విడిది కేంద్రంలో బస.






పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రకాష్ సింగ్ బాదల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

## కరెంటుబిల్లు కట్టలేని దద్దమ్మ ప్రాజెక్టులు కడతాడా?



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థత, చేతగానితనానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి కర్నూలు జిల్లాలో పాడుబడ్డ ఎత్తిపోతల పథకాలు. తుంగభద్ర ఎల్ఎల్ సి ద్వారా సాగునీరు సరిగా అందని 51వేల ఎకరాల ఆయకట్టు రైతులకోసం గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలో 9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించాం. ఈ పథకాలకు సంబంధించి విద్యుత్, నిర్వహణ బిల్లులు రూ.134 కోట్లను చెల్లించకలేక పాడుబెట్టింది వైసిపి ప్రభుత్వం. ఫలితంగా ప్రాజెక్టు పరిధిలోని వేలాది రైతులు సాగునీరు అందక నానా అవస్థలు పడుతున్నారు. కరెంటు బిల్లులు కట్టలేని చేతగాని దద్దమ్మ జగన్ ప్రాజెక్టులు కడతానంటే ఎలా నమ్మాలి?

చైతన్యరథం

# ఉత్సాహంగా సాగుతున్న యువగళం పాదయాత్ర

## మంత్రాలయం నియోజకవర్గంలో జననీరాజనం.. వలస కూలీల కష్టాలు చూసి చలించిన యువనేత







యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంత్రాలయం నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతోంది. 81వరోజు పాదయాత్ర కోసిగి శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా మహిళలు, యువకులు, వృద్ధులు, చిన్నపిల్లలు యువనేతకు నీరాజనాలు పలికారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. పాదయాత్ర దారిలో కోసిగికి చెందిన వలస కూలీలను చూసి యువనేత లోకేష్ చలించిపోయారు. కోసిగికి చెందిన 20మంది వలసకూలీలు గుంటూరువెళ్లి మిర్చి కోత పనులు చేసుకొని ఒక వాహనంలో తిరిగివస్తుండగా, యువనేత లోకేష్ వారిని పలకరించారు. స్థానికంగా పనుల్లేక 3నెలలు పనులకోసం గుంటూరు వెళ్లి వస్తున్నామని వారు చెప్పడంతో లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. వ్యవసాయ వ్యవసాయ కూలీలకు పనులు కల్పించలేని చెత్త ప్రభుత్వం రాజ్యమేలుతోందని యువనేత మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వలసలు వెళ్లే అవసరం లేకుండా పంటలకు సాగునీరందించి స్థానికంగానే పనులు లభించేలా చేస్తామని భరోసా ఇచ్చారు. మార్గమధ్యంలో పొలాల్లోకి దిగి పలువురు రైతులను పలకరించిన యువనేత వ్యవసాయంలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తోందని తెలిపారు. రాబోయే టిడిపి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గురురాఘవేంద్ర బసలదొడ్డి ఎత్తిపోతల పథకాన్ని యువనేత పరిశీలించారు. కరెంటు బిల్లులు, నిర్వహణ నిధులు విడుదల చేయకుండా ఈ పథకాన్ని మూలనబెట్టడంపై యువనేత మండిపడ్డారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం లచ్చుమర్రి శివార్లనుంచి ప్రారంభమైన పాదయాత్ర మాధవరం శివార్లలోని విడిది కేంద్రానికి చేరుకుంది.



















# ముస్లిం ప్రార్థన మందిరాల రక్షణకు ప్రత్యేక చట్టం

(మొదటిపేజి తరువాయి)

పి-4 కాన్సెప్ట్ అని వివరించారు. గతంలో హైదరబాద్ లో 6నెలలు కర్ఫ్యూ ఉండేది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకే హైదరాబాద్ లో మతకలహాలు కట్టడిచేసింది. పాతబస్తీని బ్రమ్మాండంగా అభివృద్ధిచే సింది. ముస్లింలు ఎక్కువగా ఉండే హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపింది టీడీపీనే. పెదకూరపాడు చుట్టుపక్కల ఆటోమొబైల్ పరిశ్రమపై ఆధారపడి బతికేవారు ఎక్కువ ఉన్నారని చెప్పారు. ఆటోమొబైల్ పరిశ్రమపై ఆధారపడిన మెకానిక్ లకు కూడా ఐటీఉద్యోగుల మాదిరి ఎక్కువఆదాయం. మంచి భవిష్యత్ ఉండేలా చర్యలు తీసుకుంటాము. అరబిక్ పాఠశాలని. గుంటూరుజిల్లాలో ఉర్దూయూనివర్శిటీ బ్రాంచ్ ను ఏర్పాటుచేస్తాము. ఈ నియోజకవర్గంలో ఆటోనగర్ అవసరముంది. దాన్నికూడా పెట్టిస్తాం. మానవవనరుల అభివృద్ధి. సాంకేతికతతో ఏదైనా సాధించవచ్చని నిరూపించానన్నారు. మైనారిటీల మనోభావాలు, సమస్యలు తెలుసుకోవడానికి. భవిష్యత్ లో వాటికోసం సరైన యాక్షన్ ప్లాన్ చేసేందుకే మైనారిటీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించినట్టు చెప్పారు. దేశంలో మైనారిటీలను ఎక్కువగా మోసంచేసిన పార్టీ, ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిపార్టీ ప్రభుత్వాలే. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి మైనారిటీలకు ఆ పార్టీ, టీడీపీ ప్రభుత్వా లు ఏంచేశాయో మైనారిటీ సోదర, సోదరీమణులు ఆలోచనచేయాలని కోరారు. మైనారిటీ కార్పొరేషన్ తీసుకొచ్చిందే స్వర్గీయ ఎన్టీఆర్.మైనారిటీ కమిషన్ తీసు కొచ్చింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. అలానే ఉర్దూని రెండోభాషగా చేయాలని ఉమ్మడిరాష్ట్రంలో ముస్లింలు ఉద్యమాలుచేశారు. 2014లో నేను ముఖ్యమంత్రి అ య్యాక ఏపీలోని 13జిల్లాల్లో ఉర్దూని రెండో భాషగా ప్రకటించానని మీరు గుర్తుంచుకో వాలి. గతంలో హజ్ యాత్రకు వెళ్లాలంటే ముంబైమీదుగా వెళ్లేవారు. కానీ టీడీపీప్రభుత్వం హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టి, అక్కడినుంచే నేరుగా హజ్ యాత్రకు వెళ్లడా నికి ప్రత్యేక విమానసర్వీసులు నడిపించింది. టీడీపీ, ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పుడే హైదరాబాద్ లో కేంద్రీయ ఉర్దూవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేసింది. రాష్ట్రవిభజన తర్వాత విజయవాడలో, కడపలో హజ్ హౌస్ లు నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించింది టీడీపీ ప్రభుత్వమే. కర్నూల్లో ఉర్దూవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేసింది కూడా టీడీపీప్రభుత్వమే. ముస్లింలలోని పేదలకోసం దుకాన్-మకాన్ పథకం తీసుకొచ్చాము. మైనారిటీల ఆడపిల్లల పెళ్లిళ్లు చేసుకోవడానికి ఇబ్బందిపడుతున్నారని ఎలాంటి నిబంధనలు లేకుండా దుల్హాన్ పథకం కింద రూ.50వేలు అందించాము అని చంద్రబాబు వివరించారు.

**అడ్డగోలు నిబంధనలు**

ముస్లింవధూవరులు ఇద్దరూ 10వతరగతి చదివిఉండాలని. రాష్ట్రంలోనే నివసించాలని అప్పుడే దుల్హాన్ పథకం వర్తిస్తుందని జగన్ అడ్డగోలు నిబంధనలు తీసుకొచ్చాడు. మరి తనపక్కనుండే



సలహాదారులకు ఎందుకని ఎలాంటి నిబంధనలు పెట్టడు? టీడీపీ ప్రభుత్వం రాగానే ఎలాంటి నిబంధనలులేకుండా, గతంలో మాదిరే దుల్హాన్ పథకం అమలుచేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. టీడీపీప్రభుత్వం రాష్ట్రంలో 10లక్షలకుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చింది. మరలా సంక్రాంతి పండుగకి సంక్రాంతికానుక ఇచ్చింది. పేదవాళ్లు అందరూ సంతోషంగా పండుగచేసుకోవాలనే ఆనాడు రెండుకానుకలు ఇచ్చాను. రంజాన్ సందర్భంలో దా నాలు చేసేవారు అల్లాకు దగ్గరవుతారని ప్రతీతి. అదికూడా విస్మరించి ఈ జగన్, రంజాన్ తోఫాను తొలగించాడు.

దుల్హాన్ పథకానికి డబ్బుల్లేవంటున్న ముఖ్యమంత్రి, తన అసాక్షి పత్రికకు మాత్రం ప్రక టనలరూపంలో 1000కోట్లు దోచిపెట్టాడు. నాకుపేపర్, టీవీ లేదంటున్న జగన్ సాక్షి పత్రిక, సాక్షి టీవీ ఎవరబ్బసొమ్మో చెప్పాలి. ముఖ్యమంత్రి నోరుతెరిస్తే అబద్ధాలే. నష్టాల్లోఉన్నసాక్షి మీడియాకు, జగన్ ముఖ్యమంత్రి అయ్యాకే కాసులపంట పండింది అని ఆరోపించారు.

**ముస్లింలకు రిజర్వేషన్ ఘనత టిడిపిదే**

ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అమలయ్యేలాచేసింది తెలుగుదేశంప్రభుత్వమే. ఊరికే రిజర్వేషన్లు అనిచెప్పి అమలుచేయకుండా గాలికివదిలేస్తే, దానిపై టీడీపీ ప్రభు త్వం హైకోర్ట్ లో, సుప్రీంకోర్టులో పోరాడింది. ఎంతడబ్బు ఖర్చైనా పరవాలేదు మైనారిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని చెప్పాను. మైనారిటీల మనోభావాలను టీడీపీ ప్రభుత్వం గౌరవించింది కాబట్టే 316 దర్గాల మరమ్మతులకు ఆర్థికసహాయం అందించింది. 1385 మసీదుల నిర్మాణానికి, 43 ఖబరిస్తాన్ లు, 65 ఈద్గాలు, 164 ముస్లింప్రార్థనామందిరాల నిర్మాణానికి టీడీపీప్రభు త్వం నిధులిచ్చింది. మీకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఇవన్నీచేసినట్టు చంద్రబాబు వివరించారు. ఇమామ్, మౌజన్ లకు దేశంలోనే తొలిసారి గౌరవవేతనం అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే. ముస్లింయువతకు విదేశీవిద్య అమలుచేశాం. 567 మంది ముస్లిం యువతీయువకుల్ని ప్రపంచంలోని అన్నిదేశాలకు విద్యాభ్యాసంకోసం పంపిన ఘనత టీడీపీదే. టీడీపీప్రభుత్వం రాగానేమరలా ముస్లిం యువతకు విదేశీవిద్య అమలు చేస్తాం. ఉన్నతచదువులు చదువుకోవాలన్న మీపిల్లలఆశల్ని నిజంచేస్తాం. మసీదు స్థలాలకు పట్టాలులేవని. రూపాయిఖర్చులేకుండా వాటిని రిజి స్ట్రేషన్ చేయించాలని కోరారు. మీరుకోరిన దాన్ని మనప్రభుత్వం రాగానే అమలుచేస్తామని హామీ ఇచ్చారు. పేదరికంలో మగ్గిపోతున్న ముస్లింయువతకు. స్వయంఉపాధి కింద ఒక్కొక్కరికి రూ.3లక్షల రుణం అందించి. రూ.లక్ష సబ్సిడీ అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వా నిదే. అదికూడా జగన్ రాగానే రద్దుచేశాడు.

ముస్లిం మైనారిటీలకు జగన్ రెడ్డి ఒక్కకార్యక్రమమైనా అమలుచేస్తున్నాడా? అని ప్రశ్నించారు. ఇక్కడి ఎమ్మెల్యే వంకర్రావు వ్యవహారశైలి చూశారా? మనబ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగిస్తాడా? ఇసుకదోపిడీలో వంకర్రావు మునిగితేలుతున్నాడు. మైనారిటీసోదరుల





పై తప్పుడుకేసులు పెట్టిస్తున్నాడు. ప్రశ్నించిన కొమ్మాలపాటి శ్రీధర్ ను మీఇళ్లల్లో ఉన్నాడని అరెస్ట్ చేసి లాక్కెళ్లారు అని ధ్వజమెత్తారు. ముస్లిం మైనారిటీలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రానివ్వను. మీ ప్రాణానికి నాప్రాణం అడ్డేస్తానుతప్ప మీకు ఇబ్బంది రానివ్వను. కానీ సరైన సమయంలో మీరు సరైన నిర్ణయం తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ఏంచేస్తాడో ఎవరికీ అర్థంకాదు. పిచ్చితుగ్లక్ కంటే దారుణంగా తయారయ్యాడు. ముస్లింలకు అన్యాయంచేసి, వారిప్రాణాలు తీస్తూ, వారికి మంత్రి పదవి ఇచ్చానంటే సరిపోతుందా? మీరే చెప్పండి? తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీలకు రాజ్యసభఇచ్చింది. తన కేసులమాఫీ కోసం దళారీలకోసం జగన్ రాజ్యసభ పదవి కట్టబెట్టాడు అని విమర్శించారు.

**న్యాయస్థానాలే రక్ష**

జీవోనెం-1ని సుప్రీంకోర్టు తప్పపట్టింది. న్యాయస్థానాలు లేకపోతే ఈ సైకో మనల్ని బతకనిచ్చేవాడుకాదు. తానే బాబాయ్ ని చంపి, ఆ నేరాన్ని నాపైకి నెట్టాలనిచూశా డు. సుప్రీంకోర్టు జోక్యంచేసుకోకపోతే వీళ్ల దుర్మార్గం ప్రజలకు తెలిసేది కాదు. బాబా య్ ని చంపిన వ్యవహారంలో తాను నిర్దోషినని అవినాశ్ రెడ్డిచెప్పడం విడ్డూరంగా ఉంది. తండ్రినిచంపిన వారిని శిక్షించడానికి కూతురు పోరాడుతుంటే, ఆమెను వేధిస్తు న్నారు. జగన్ కు తనమన అనే తేడా లేదు అని చంద్రబాబు చెప్పారు. జగన్ ప్రభుత్వంలో మైనారిటీలపై దాడులు నిత్యకృత్యం అయ్యాయి. నరసరావు పేట లో షేక్ ఇబ్రహీంను దారుణంగా చంపారు. మైనారిటీల స్థలాన్ని ఆక్రమించడంపై ప్ర శ్నించడమే ఆయనచేసిన నేరం. రహమత్ అలీని తీవ్రంగా గాయపరిచారు. పలమ నేరు ప్రభుత్వపాఠశాలలో బాగా చదువుతున్న చిన్నారి మిస్బాను బలితీసుకున్నా రు. స్థానిక వైసీపీనేత సునీల్ తనకూతురు చదువులో ముందుండాలని, ప్రిన్సిపాల్ తో కలిసి మిస్బాను వేధించడంతో, తాను ఆత్మహత్యచేసుకుంది. నంద్యాలలో అబ్దుల్ సలాం..రాజమహేంద్రవరంలో అబ్దుల్ సత్తార్ ల కుటుంబాల్ని బలి తీసుకుంది ఎవరు? రాయచోటిలో అంగన్ వాడీ టీచర్ అయిన నజీరాపై దేశద్రోహం కేసుపెట్టారు. తల్లిని, బిడ్డను కాపాడుకోవడానికి తనకు అంగన్ వాడీ ఉద్యోగమే దిక్కని చెప్పినా వినకుండా ఆమెను వేధించారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఓదార్పు యాత్ర ఏమైంది. ఎంతోమంది మైనారిటీలు ప్రాణాలుకోల్పోతే, ఒక్క కుటుంబాన్ని అయినా పరామర్శించాడా? మాచర్ల నియోజకవర్గం ఆత్మకూరులోని 100 ముస్లిం కుటుంబా లు ఊరువిడిచి రావడానికి అక్కడి ఎమ్మెల్యేనే కారణం. గురజాల నియోజకవర్గంలో ముస్లిం బాలికపై వైసీపీఎమ్మెల్యే అనుచరులు అత్యాచారంచేస్తే ఎవరిపైనా ఎలాంటి చర్యలులేవు. పెదకూరపాడులో రంజాన్ మాసంలో ముస్లింలఇళ్లలో పోలీసులు చొరబ డటం ఏమిటి? మాజీఎమ్మెల్యే శ్రీధర్ ఏమైనా టెర్రరిస్టా డెకాయిట్టా? ఆయన్ని వెతికే నెపంతో మీ ఇళ్లల్లోకి పోలీసుల్ని పంపడం సైకోపాలన కాక ఏమిటి? అని ప్రశ్నించారు.

# మోటార్లకు మీటర్లు బిగిస్తే పగులగొట్టండి

(మొదటిపేజి తరువాయి)

వచ్చాయి. నీళ్ళు ఇస్తే రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం టిడిపి హయాంలో 11 వేల కోట్లు ఖర్చు చేసాం. జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో టిడిపి ప్రభుత్వం ఖర్చు చేసిన దానిలో పది శాతం కూడా ఖర్చు చెయ్యలేదు.డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసి రాయలసీమ రైతాంగాన్ని దెబ్బతీశారు.అకాల వర్షాలతో రైతులు నష్టపోతే కనీసం పంట నష్టం అంచనా వేసే దిక్కు లేదు. రైతుల రాజ్యం తెస్తానని, రైతులు లేని రాజ్యం తెచ్చాడు జగన్. ఏపి రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 3 స్థానంలోనే ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2 వ స్థానంలో ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో సబ్సిడీ ధరకే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందజేసాం. రైతు రథాలు, డ్రిప్ ఇరిగేషన్ అందజేసాం. రైతులు నష్టపోతే నష్ట పరహారాన్ని అందించింది టిడిపి ప్రభుత్వం. జగన్ నష్ట పరిహారం ఇవ్వడం లేదు. క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని రద్దు చేశారు.రూ.50 వేల లోపు రుణాలు అన్ని ఒకే సంతకంతో రద్దు చేసిన ఘనత టిడిపిదేనని పేర్కొన్నారు. టిడిపి హయాంలో రైతుల్ని ఆదుకోవడానికి ఇచ్చిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశాడు జగన్. కోర్టు దొంగ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉంటే ఆయన కోర్టు లో దొంగతనం చేసే పనిలో బిజీ గా ఉన్నారు.టిడిపి ప్రభుత్వంలో ఒక్కో రైతుపై రూ.70 వేలు అప్పు ఉంటే జగన్ పాలన లో ఒక్కో రైతు పై అప్పు రూ.2.50 లక్షలకు చేరిందని లోకేష్ చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు ధర కల్పిస్తాం.ఉల్లి రైతులను ఆదుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. గిట్టుబాటు ధర ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. నకిలీ విత్తనాలతో పత్తి రైతులు నష్టపోతే ప్రభుత్వం ప్రకృతి కారణంగా నష్టం వచ్చిందని కొట్టిపారేసింది.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నాణ్యమైన విత్తనాలు అందజేస్తాం. నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీల పై చర్యలు తీసుకుంటాం.మిర్చి రైతులు అమ్ముకోవడానికి గుంటూరు వెళ్తున్నారు. అందుకే ఆదోనిలో మిర్చి యార్డు ఏర్పాటు చేస్తాం. మిరప రైతులను ఆదుకుంటాం.టొమాటో రైతులను ఆదుకోవడానికి ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్, టొమాటో వాల్యూ చైన్ ప్రాజెక్టు అమలు చేస్తాం.రైతులకు ఉచిత విద్యుత్ కూడా సరిగ్గా ఇవ్వలేని చెత్త ప్రభుత్వం జగన్ ది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పగలే ఉచిత విద్యుత్ అందజేస్తామని లోకేష్ వివరించారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్న విష నాగు కుటుంబం ఎప్పుడైనా ముఖ్యమంత్రి ని కలిసి రైతులను ఆదుకోవాలి అని కోరారా? అని ప్రశ్నించారు. భూమి యజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతులను ఆదుకోవడం కోసం ప్రత్యేక



చట్టం తీసుకొస్తాం. టిడిపి హయాంలో పాడి రైతుల్ని ఆదుకున్నాం. సబ్సిడీ ధరకే మేత, దాణా అందించాం. పశువులు కొనడానికి సబ్సిడీ లో రుణాలు అందించాం. జగన్ పాలనలో పాడి రైతుల్ని కనీసం పట్టించుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అందజేసిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు పాడి రైతులకు అందజేస్తామని లోకేష్ వెల్లడించారు. టిడిపి హయాంలో క్యూ లైన్లు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించాం. ఇప్పుడు ఆర్బికే అంటూ హడావిడిగా కేంద్రాలు ప్రారంభించి పబ్లిసిటీ చేసుకోవడం తప్ప కనీసం అక్కడ విత్తనాలు, ఎరువులు ఇవ్వలేని దుస్థితి. ఆర్డీఎస్ రైట్ కెనాల్, గురురాఘవేంద్ర ప్రాజెక్టు, పులి కనుమతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం.గోదావరి, కృష్ణా, పెన్నా నదులు అనుసంధానం చేసి రాయలసీమ రైతులకి సాగునీరు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. సమావేశంలో మంత్రాలయం ప్రాంతానికి చెందిన రైతులు పలు ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఉల్లి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నాం. గిట్టుబాటు ధర ఉండటం లేదు. మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నాం. ఎకరాకు లక్ష రూపాయిలు పెట్టుబడి అవుతుంది. కనీసం అమ్ముకోవడానికి యార్డ్ లేక ఇబ్బంది పడుతున్నాం. అనేక జబ్బులు వస్తున్నాయి. తద్వారా దిగుబడి తగ్గిపోతుంది. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రేట్లు జగన్ ప్రభుత్వంలో విపరీతంగా పెరిగిపోయాయి. కనీసం 9 గంటల ఉచిత విద్యుత్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. స్థానిక ఎమ్మెల్యే సాగునీరు ఇవ్వకుండా ప్రాజెక్టుల్లో చేపల పెంపకం చెప్పటి కోట్లు గడిస్తున్నాడు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నాం. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మమ్మలని ఎలా ఆదుకుంటారు? జగన్ పాలనలో పాడి రైతులకు ఎటువంటి సహాయం అందడం లేదు. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు అందడం లేదు అని లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

## అన్నదాతలకు అండగా వుంటాం

నారా లోకేష్ హామీ



టిడిపి ప్రభుత్వం వచ్చాక అన్నదాతలకు అండగా నిలుస్తాం, నష్టపోయిన రైతాంగానికి ఆదకుంటాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోసిగి శివార్లలో మోహన్, శ్రీరామ్ అనే బొప్పాయి రైతులను లోకేష్ కలసి వారి కష్టాలను తెలుసుకున్నారు.

తాము చెరో నాలుగు ఎకరాలు పొట్టి బొప్పాయి వేస్తే, ఒక్కొక్కరికి 8లక్షలు నష్టం వచ్చింది. ఇటీవల ఈదురుగాలులు, అకాలవర్షాలకు చెట్లు దెబ్బతిన్నాయి. కాయలు నేల రాలాయి. అధికారులు వచ్చి పంటను పరిశీలించాలని కోరితే, పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తెండి రాస్తామన్నారు. పంట పరిశీలించకుండా నష్టం ఎలా అంచనా వేస్తారని అడిగితే ఇష్టమైతే మేం అడిగిన వివరాలు తెండి. లేకపోతే మానుకోండని ఆర్ బికెలో సమాధానమిచ్చారు. రెండనెలలైనా ఇంతవరకు ఎవరు పంటను పరిశీలించడానికి రాలేదు. నీళ్లులేకపోతే పులికనుమ నుంచి 10లక్షలు ఖర్చుపెట్టి 4కి.మీ పైపులు వేసి నీళ్లు తెచ్చుకోవాల్సి వచ్చింది. గతంలో ఇరుగుపొరుగు వారు బొప్పాయి వేస్తే లాభాలు వచ్చాయని చెబితే మేం ఈ పంట ఎంచుకున్నాం. ప్రభుత్వం నుంచి సాయం అందకపోతే వ్యవసాయం చేయలేం అని వారు లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను నట్టేట ముంచాడు.

సొంతంగా ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీ పెడుతుందని చెప్పి ఇంతవరకు రిజిస్ట్రేషన్ కూడా చేయించలేదు. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందడం లేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో డ్రిప్, ఇన్ పుట్ సబ్సిడీ, పంటనష్టపోతే సకాలంలో క్రాప్ ఇన్సూరెన్స్ అందజేశాం.

జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రతిరైతుపైన సగటు రూ.2.5లక్షల అప్పుతో జాతీయస్థాయిలో మొదటిస్థానంలో ఉన్నారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## వలసకూలీలను చూసి చలించిన లోకేష్

మంత్రాలయం నియోజకవర్గంలో పాదయాత్ర దారిలో కోసిగికి చెందిన వ్యవసాయ కూలీలను చూసి యువనేత లోకేష్ చలించిపోయారు. కోసిగికి చెందిన 20మంది వలసకూలీలు గుంటూరువెళ్లి మిర్చి కోత పనులు చేసుకొని ఒక వాహనంలో తిరిగివస్తుండగా, యువనేత లోకేష్ వారిని పలకరించారు. స్థానికంగా పనుల్లేక 3నెలలు పనులకోసం గుంటూరు వెళ్లి వస్తున్నామని వారు చెప్పడంతో లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. వ్యవసాయ వ్యవసాయ కూలీలకు పనులు కల్పించలేని చెత్త ప్రభుత్వం రాజ్యమేలుతోందని యువనేత మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వలసలు వెళ్లే అవసరం లేకుండా పంటలకు సాగునీరందించి స్థానికంగానే పనులు లభించేలా చేస్తామని భరోసా ఇచ్చారు.

## నరేగా పథకం వ్యవసాయానికి అనుసంధానం

పరిశీలనకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే నరేగా పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులు, కూలీలకు సౌలభ్యంగా ఉండేలా చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం మంత్రాలయం నియోజకవర్గం డి.బెళగల్ గ్రామస్తులు యువనేత నారా లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. మా గ్రామానికి 4కిలోమీటర్ల దూరంలో పులికనుమ, గురురాఘవేంద్ర ప్రాజెక్టు, బసలదొడ్డి ఎత్తిపోతల ఉన్నాయి. మా గ్రామానికి 8కిలోమీటర్ల దూరంలో తుంగభద్ర నది ఉంది. కానీ మా గ్రామానికి తాగు,సాగు నీరు అందడం లేదు. తుంగభద్ర నుంచి ఎత్తిపోతల ద్వారా మాకు నీరు అందించాలి. డి.బెళగల్ మండలానికి డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయాలి. మా గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలి. ఉచిత విద్య, వైద్యం, పంటలకు గిట్టుబాటు ధరలు, మంచి విత్తనాలు అందించాలి. వైసీపీ ప్రభుత్వం మా గ్రామ నిధులు రూ.35లక్షలు లాక్కుంది. వాటిని తిరిగి ఇప్పించాలి. నరేగా పథకం పనులకు సంబంధిన కూలీ సొమ్ము గతంలో సకాలంలో వచ్చేవి. నేడు 3నెలలైనా రావడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. సిపి ప్రజాప్రతినిధులకు దోచుకోవడం,దాచుకోవడం తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదు. సమీపంలో నీటి వనరులున్నా తాగునీరు అందని దుస్థితి కల్పించడం బాధాకరం. గురురాఘవేంద్ర, పులికనుమ ప్రాజెక్టులను చేపల పెంపకం కోసం నీళ్లివ్వకుండా రైతుల నోళ్లుగొట్టడం దారుణం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంతంలో తాగునీటి పథకాన్ని ఏర్పాటుచేసి 24/7 తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.గతంలో మాదిరి సబ్సిడీలు, విత్తనాలు అందించి రైతులను ఆదుకుంటాం అని లోకేష్ వెల్లడించారు.

# మౌనం వీడుదాం.. అన్యాయం చేసిన జగన్‌పై తిరగబడదాం





**చదువులు, సంక్షేమం, పదవులు దూరం చేసి బీసీలను జగన్ బానిసల్ని చేద్దామనుకుంటున్నాడు**

**సంద్రంలో ఎదురీదే నావలా.. జగన్ అరాచకాలను ఎదురిద్దాం**

**సంపద సృష్టించి.. ప్రజలకు పంచే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం**

**తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి సభ్యుల శిక్షణా కార్యక్రమంలో కొల్లు రవీంద్ర**

మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు ప్రాణాలు పణంగా పెట్టి మరీ సంద్రానికి ఎదురీదుతాం. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచక, దుర్మార్గ విధానాలపై పోరాడి గెలుద్దాం. సంక్షేమం దూరం చేసి, పదవులు దూరం చేసి బీసీలను అణగదొక్కాలనుకుంటున్న జగన్ రెడ్డికి బీసీల సత్తా ఏంటో చాటి చెబుదామని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మత్స్యకార, బెస్త, వడ్డీ, అగ్నికుల క్షత్రియ, వన్యకుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఫెడరేషన్లు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి రుణాలు అందించి, వారిని ఆర్థికంగా వృద్ధి బాటలో నడిపించేందుకు చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటే, జగన్ రెడ్డి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశానని చెప్పడం తప్ప ఏం ఉద్ధరించారు? ఏ కార్పొరేషన్ ద్వారా కూడా పైసా ప్రయోజనం కల్పించింది లేదు. కూర్చోడానికి కుర్చీలు కూడా లేని దుస్థితి కార్పొరేషన్లకు పట్టించారు. టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు వలలు, పడవలు, ఐస్ బాక్సులు, మోపెడ్స్, త్రీవీలర్స్, ఫోర్ వీలర్స్ అందించింది. మత్స్యకారులు వేట చేసుకోవడం నుండి తెచ్చిన మత్స్య సంపదను అమ్ముకునే వరకు అండగా నిలిచింది. కానీ నేడు జీవో నెం.217 తెచ్చి మత్స్యకారుల్ని రోడ్డున పడేశారు. వారి హక్కుల్ని కూడా హరిస్తూ, వారి సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. బీసీలంతా ఏకమైతే జగన్ లాంటి దుర్మార్గుడు ఏమీ చేయలేడు. మనం చైతన్యవంతమైతే వారి ఆటలు సాగవని తెలిసే అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడు. బీసీలు బలం చూపించాల్సిన సమయం వచ్చింది. బీసీలంటే బలహీనులు కాదు అత్యంత బలమైన వర్గీయులని గుర్తించేలా చేద్దాం. జగన్ బీసీలకు చేసిన అరాచకాలపై తాడోపేడో తేల్చుకుందాం. కులాల వారీగా జనాభా, ఓట్ల లెక్కలు తీసుకుని, ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుందాం. అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెప్పాలి. బీసీల కోసం జిల్లాల వారీగా మేనిఫెస్టో రూపొందించి తు.చ తప్పకుండా అమలు చేయిదే బాధ్యత నేను తీసుకుంటాను. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్, రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఎన్నో పథకాలు చంద్రబాబు చేపట్టి బీసీలు చదువుకోవాలని ప్రోత్సహించారు. చదువుతోనే ఉన్నత ఉద్యోగాలు, ఉన్నతమైన జీవితం దక్కుతాయని భావించారు. కానీ జగన్ అన్నీ రద్దు చేసి బీసీలు వెనకే ఉండాలి, జగన్ రెడ్డికి జై కొట్టాలి అనేలా వ్యవహరిస్తూ అణగదొక్కుతున్నాడు. రాజకీయాల్లోకి వచ్చిన రోజు నుండి అందరితో స్నేహపూర్వకంగా ఉండడమే తప్ప, ఎలాంటి గొడవలకు దిగిన చరిత్ర కూడా నాకులేదు. అలాంటి నాపై హత్యానేరం మోపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. అలాంటి సమయంలో చంద్రబాబు గారు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీసీలపై ఆయనకు ఉండే చిత్తశుద్ధి అది. అందుకే చంద్రబాబునుముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టే వరకు అలుపెరుగకపోరాడుతా అని పేర్కొన్నారు.

టీడీపీ మానవ వనరుల విభాగం అధ్యక్షులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ 142 కులాలుగా బీసీలు విడిపోవడంతో నిధులు, పదవుల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. చంద్రబాబు నాయుడు తన అనుభవంతో బీసీలందరినీ ఏకం చేయాలని భావించి బీసీ సాధికార సమితులకు రూపకల్పన చేశారు. నాయకత్వాన్ని పెంచడం, బీసీల్లో రాజకీయ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలకు జరిగిన అన్యాయం కంటే.. జగన్ నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్యాయమే ఎక్కువ. జనాభాలో 50శాతం ఉన్నప్పటికీ నిధులు సాధించుకోవడంలో వెనుకబడ్డాం. టీడీపీ భూములిచ్చింది. సబ్ ప్లాన్‌తో నిధులిచ్చింది. కానీ ఇప్పుడు నిధులు లేవు. భూములు లాక్కుంటున్నారు. బీసీలు ఏకమైతే జగన్ రెడ్డికి చుక్కలు కనిపిస్తాయని తెలిసే కులాల వారీగా విడగొట్టి నకిలీ కార్పొరేషన్లు పెట్టాడు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, నిధులు మళ్లించడం బీసీ ద్రోహం కాదా?

చంద్రబాబు హయాంలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలు పెట్టి, వాటిని నీటి వనరుల్లో వదిలి, వాటిని వేటాడుకుని అమ్ముకునే హక్కుల్ని మత్స్యకారులకు అందిస్తే నేడు అవన్నీ వదిలేసి, నీటి వనరుల్ని మాత్రం వేలం వేస్తూ లాక్కోవాలని జగన్ చూస్తున్నాడు. మార్కెటింగ్ లేదు, స్టోరేజీ కేంద్రాలు లేవు. అయినా బీసీలను ఉద్ధరంచానని చెప్పుకోవడం జగన్ దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనం.

తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్స్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, బీసీలను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తే, జగన్ రెడ్డి దగా చేస్తూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడు. నిధుల్లేని కార్పొరేషన్లతో సంక్షేమానికి తూట్లు పొడిచారన్నారు. అప్పులు చేసి బటన్ నొక్కుతూ అదే సంక్షేమం అనేలా జగన్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు.

తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవం నడుస్తోంది. మనం చేసే కార్యక్రమాలను నలుగురికి చేరవేయకుంటే మనం చేసినట్లు ఎలా తెలుస్తుంది. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు ప్రజలకు వివరించడానికి, తెలుగుదేశం చేసిన అభివృద్ధిపై స్పష్టత ఇవ్వడానికి సోషల్ మీడియా అతిపెద్ద ఆయుధం అన్నారు.

ఓటర్ జాబితా పరిశీలకులు కోనేరు సురేష్ మాట్లాడుతూ మనం ఎన్ని రకాలుగా పోరాటం చేసినా ఓటర్ జాబితాను పరిశీలించుకోకుంటే తీవ్రంగా నష్టపోతాం. గత ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాల విషయంలో జాగ్రత్త తీసుకోకపోవడంతోనే అధికారాన్ని కోల్పోయాం. వచ్చే ఎన్నికల్లో గత పరిస్థితులు మళ్లీ ఎదురవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. 2014 ఎన్నికల్లో మనకు అనుకూలంగా ఉన్న మండలాలు, గ్రామాల్లో 2019 ఎన్నికల్లో ఓట్లు పడకపోవడానికి మనం ఓటర్ వెరిఫికేషన్ చేసుకోకపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఈ ఎన్నికల్లో అలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకుంటే గెలుపు మనదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ఐదు కులాల కో ఆర్డినేటర్ పోలిశెట్టి, మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ సింహాచలం, అగ్నికుల క్షత్రియ సాధికార సమితి కన్వీనర్ రవీంద్రనాథ్ ఠాగూర్, బెస్త సాధికార సమితి కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, వన్యకుల క్షత్రియ సాధికార సమితి కన్వీనర్ మునిరాజు, వడ్డీ సాధికార సమితి కన్వీనర్ ఏసురాజు, చిత్తూరు జిల్లా బీసీ అధ్యక్షులు షన్ముఖం రెడ్డి, సాధికార కమిటీ సభ్యులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.





# పెద్దపప్పూరు మండలంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చంద్రబాబు లేఖ -



అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు.

**లేఖలోని అంశాలు :-**

- రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలపై పలుమార్లు మీకు గతంలో ఫిర్యాదు చేశాము.
- అయినా ఆయా ఫిర్యాదులపై మీరు తగురీతిలో స్పందించి చర్యలు తీసుకోలేదు.
- ఇప్పుడు అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం పెన్నా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి.
- అధికార వైఎస్సార్‌సీపీ నేతలతో ఓ వర్గం అధికారులు కుమ్మక్కై ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారు.
- అనుమతించిన దానికి మించి జయప్రకాష్ వెంచర్స్ ఇసుక తవ్వకాలకు చేస్తోంది.
- ఇక్కడ అక్రమ తవ్వకాలపై హైకోర్టులో కూడా విచారణ జరిగింది.
- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి), ఇతర కోర్టుల నుండి అనేక ఆదేశాలు ఉన్నప్పటికీ, ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టలేదు
- నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వారిపై దాడులు చేస్తున్నారు
- అక్రమాలను అరికట్టడంలో ప్రభుత్వ శాఖలు, అధికారులు విఫలం అవుతున్నారు.
- ఇష్టారీతిన ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం జరగుతుంది.
- పరిస్థితి చేయిదాటిపోకముందే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను తక్షణమే అరికట్టడంతోపాటు సహజ వనరులను కాపాడుకోవడం చాలా ముఖ్యం.

# జగన్ బటన్ నొక్కుడు మోసాలు: కొల్లు రవీంద్ర



విద్యార్థుల తరపున పోరాడటానికి, జగన్‌ను ఇంటికి పంపడానికి టీడీపీ సిద్ధంగా ఉందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడారు బటన్‌ల ముఖ్యమంత్రి మళ్లీ బటన్ నొక్కడానికి సిద్ధమయ్యాడు. వసతి దీవెన పేరుతో మళ్లీ బటన్ నొక్కుడు కార్యక్రమం చేపట్టి ప్రజల్ని మోసం చేశారు. జగన్ విద్యా వ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును సర్వ నాశనం చేశారు. టీడీపీ హయాంలో విద్యార్థులకు ఇచ్చిన డైట్ ఛార్జెస్, కాస్మోటిక్ ఛార్జెస లను తీసేసి వసతి దీవెన పేరుతో కొత్తగా ఇస్తున్నట్లు పేరు మార్చి ప్రచారం చేసుకుటున్నారు. మభ్యపెడితే నమ్మడానికి ప్రజలు అమాయకులు కారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జస్ పెంచలేదు. తెలుగుదేశం హయాంలో హాస్టల్ విద్యార్థులకు 19,500 రూపాయలు ఇస్తే.. నేడు జగన్ రూ.15 వేలు ఇస్తున్నారు. ఐటీ అయితే పది వేలు. ఇంజనీరింగ్ అయితే 15 వేలు. డిగ్రీ, మెడిసన్ చదివే వారికి రూ.20 వేలు ఇవ్వడం అన్యాయం. టీడీపీ హయాంలో నిత్యవసర ధరలెంత ఉన్నాయి? నేడు ఎంతున్నాయి? విద్యార్థులకు న్యాయబద్ధంగా ఇంతిస్తే సరిపోతుందో జగన్ చెప్పగలరా? ఈ ముఖ్యమంత్రి విద్యార్థుల పొట్ట గొడుతున్నారు. టీడీపీ హయాంలో పేద విద్యార్థులకు పీజీ, డిగ్రీలు చదివించాం. పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ లేకుండా చేసింది ఈ జగన్ కాదా అని ప్రశ్నించారు. పేద విద్యార్థులు కేవలం డిగ్రీకే పరిమితమవ్వాలన్నారు. మీ బతుకులింతే, మీరు డిగ్రీ వరకు మాత్రమే చదవండని జగన్ పేద విద్యార్థులకు ఆంక్షలు విధించినట్లుంది. టీడీపీ హయాంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇచ్చాం. నేడు కేవలం తొమ్మిదిన్నర లక్షల మందికి మాత్రమే ఫీజురీయంబర్స్ మెంట్ ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం. దాదాపు ఆరున్నర లక్షల మంది విద్యార్థులు జగన్ దృష్టిలో కోటీశ్వరులైపోయారా? లేక రాష్ట్రం వదలి వెళ్లిపోయారా? ఈ ఆరున్నర లక్షల మంది విద్యార్థులు ఎక్కడికి వెళ్లారో జగన్ సమాధానం చెప్పాలి. జగన్ విద్యార్థుల జీవితాలను రోడ్డున పడేశారు. ఎయిడెడ్ స్కూళ్లను మూత వేయించారు. మెర్జింగ్ పేరుతో దాదాపు 11 వేల స్కూళ్లు ఈ రాష్ట్రంలో మూతపడ్డాయి. బటన్‌లు నొక్కి రాష్ట్రాభివృద్ధిని దిగజార్చిన ముఖ్యమంత్రిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. విద్యార్థుల తరపున పోరాడటానికి టీడీపీ సిద్ధంగా వుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# రివర్స్ టెండరింగ్ డ్రామాలతో పోలవరం ప్రాజెక్టు నాశనం : దేవినేని ఉమా

ఆంధ్రులజీవనాడి, కోట్లాదిరైతులకు, 50లక్షల ఎకరాలకుసాగునీరు అందించే బహుళార్థ సాధక ప్రాజెక్ట్, 960 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్రానికి అందించే ప్రాజెక్ట్ అయిన పోలవరం నిర్మాణాన్ని చంద్రబాబు హయాంలో 72శాతానికిపైగా పూర్తిచేస్తే, రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, కమీషన్లకక్కుర్తితో జగన్ సర్వనాశనం చేశాడని, గొప్ప ప్రాజెక్ట్‌ను బ్యారేజ్‌గా మార్చి, డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో ముంచేశాడని, రెండు, మూడేళ్లలో వచ్చిన వరద ధాటికి పోలవరం నిర్వాసితులు ప్రాణాలు కాపాడుకోవడానికి కొండలు, గుట్టలు ఎక్కాల్సిన దుస్థితి కల్పించాడని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు పోలవరం కుడికాలువ కేంద్రంగా విచ్చలవిడిగా జరుగుతున్న మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు, అమ్మకాలుసాగిస్తున్నది ఎవరో, తన అనుచరుల ప్రమేయంపై మంత్రి అంబటి సమాధానంచెప్పాలి. పోలవరం కుడికాలువలో 6కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి, గ్రావెల్ ఉన్నాయి. రూ.870కోట్ల విలు వైన ఆ మట్టిని, గ్రావెల్ ను దోచేశారని చెబుతున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో గత 47 నెల లుగా మట్టి, గ్రావెల్ దోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం ఏంచేస్తోంది? గ్రావెల్, మట్టిదోపిడీకి సం బంధించి ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లోని ఒకమహిళా అధికారి (ఏ.ఈ.వో %--% అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) గన్నవరం పోలీస్ స్టేషన్లో 2022లో మంత్రి అనుచరులపై ఫిర్యాదు చేసింది. (ఫిర్యాదు కాపీని ఎఫ్.ఐ.ఆర్-247/2022 దేవినేని ఉమా విలేకరులకు చూపించా రు) ఫిర్యాదుచేసిన సదరు మహిళా అధికారికి బహుమానంగా ఈ ప్రభుత్వం ఆమెపై శాఖా పరమైన చర్యలు తీసుకుంది. మంత్రి అనుచరులని చెప్పుకుంటున్న రవితేజ, సునీల్ కుమార్, సంగీత్ లు ఎవరు? మంత్రి అనుచరులతో పాటు, స్థానిక అధికారపార్టీ ఎమ్మెల్యేలు పోలవరం కుడికాలువలోని విలువైనమట్టి, గ్రావెల్ ను ఇష్టానుసారం దోచేస్తున్నారు. కృష్ణాజిల్లాలోని



మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, గోదావరిజిల్లాల్లోని అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఈ దోపిడీలో మునిగితేలుతున్నారు. ఈ విధమైన దోపిడీకి ఎవరు అనుమతిచ్చారో, ఎవరి అనుమతితో రాత్రిపగలు తేడాలేకుండా యథేచ్ఛగా మట్టి, గ్రావెల్ దోచేస్తున్నారో ఇరిగేషన్ మంత్రి సమాధానం చెప్పాలి.
నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బృందం పరిశీలనకు వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారు? పరిశీలనకు వెళ్లకుండా గోతులు తవ్వి, గేట్లుపెట్టి,వాటికితాళాలు వేసింది ఎవరని అన్నారు? ఒక్కోలారీలో 100టన్నుల లోడ్ చేస్తున్నారు. మట్టి, గ్రావెల్ లారీలను స్థానికులు అడ్డుకున్నా పోలీస్, మైనింగ్ అధికారులు ఎలాంటిచర్యలు తీసుకోలేదు? స్థానికులు గొడవ చేయడంతో పోలీసులసాయంతో లారీలు పంపించేసి, తరువాత తీరుబడిగా ఘటన స్థలాలకు మైనింగ్ అధికారులువెళ్లడం ఏమిటి? కృష్ణా, గుంటూరు జిల్లాతో పాటు, ఉభయగోదావరి జిల్లాల్లో జరుగుతున్న మట్టి, గ్రావెల్ తవ్వకాల పరిశీలనకువచ్చిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బృందం పరిశీలనకు వెళ్లకుండా వైసీపీ గూండాలు అడ్డుకున్నారు. తవ్వకాలు జరిగే ప్రాంతా నికి ట్రిబ్యునల్ బృందాన్ని వెళ్లకుండా గోతులు తవ్వారు. గేట్లుపెట్టి, వాటికి తాళాలేశారు. ఇంతచేసినా కూడా ఒక మహిళా సబ్ కలెక్టర్ అదితీసింగ్ ఘటనాస్థలాన్ని పరిశీలించింది. ఆమెను అడ్డు కున్నవారిపై ముఖ్యమంత్రి ఎలాంటిచర్యలు తీసుకోలేదు? అటవీభూముల్లో జరిగే అక్రమతవ్వకాలపై ముఖ్యమంత్రి ఏంసమాధానం చెబుతారు? తప్పు అనిచెప్పిన అధికారుల్ని ఎందుకు బెదిరిస్తున్నారు. మరికొందరిని ఎందుకు ఆకస్మికంగా బదిలీ చేస్తున్నా రు? మట్టి అక్రమతవ్వకాలపై విచారణ జరుగుతుంటే ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ అధికా రులు ఎందుకువెళ్లలేదు. మాజీసైనికోద్యోగి వేసిన పిటిషన్ పై హైకోర్ట్ కి కూడా ప్రభుత్వాధి కారులు తప్పుడు సమాచారం ఇచ్చారు.
హైకోర్ట్ ఆదేశాలను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల్ని ఖాతరుచేయకుండా దోపిడీయే పరమావధిగా, డబ్బే ధ్యేయంగా మట్టి, గ్రావెల్ తవ్వకాలుసాగిస్తారా అని అన్నారు? పోలవరం కుడికాలువ కేంద్రంగా భారీఎత్తున మట్టి, గ్రావెల్ దోపిడీ జరుగుతుంటే ముఖ్యమం త్రి స్పందించడా? హైకోర్ట్ ఆదేశాలను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల్ని ఖాతరుచేయకుం డా దోపిడీయే పరమావధిగా మట్టి, గ్రావెల్ తవ్వకాలుసాగిస్తారా? రూ.10వేలకు పైగా కోర్టు ధిక్కరణ కేసులు ఏపీప్రభుత్వంపై రాష్ట్ర హైకోర్ట్ లో ఉన్నాయంటే ముఖ్యమంత్రి ఏవిధంగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నాడో చెప్పాల్సి న పనిలేదు. 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన వ్యక్తికి కోర్టులకు భయపడతాడా? అందుకే బరితెగించి ప్రజల్ని వేధిస్తూ, సహజవన రుల్ని కూడా లూటీచేస్తున్నాడు. గ్రావెల్, మట్టి అక్రమతవ్వకాలు రవాణాపై ముఖ్యమంత్రి ఎవరిపై చర్యలు తీసుకుంటాడో సమాధానం చెప్పాలి. మంత్రి అంబటిని కేబినెట్ నుంచి బర్తర ఫ్ చేస్తాడా? సొంతపార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను పార్టీ నుంచి పదవులనుంచి తప్పిస్తాడా? పోలవరం కుడికాలువ కేంద్రంగా జరిగే మట్టి, గ్రావెల్ అక్రమతవ్వకాలు, రవాణా ఒక్కసాక్షి మీడియాలో తప్పఅన్నిపత్రికలు, టీవీల్లో వచ్చింది. అయినా ముఖ్యమంత్రిలో చలనం లేదు.
నీ తాడేపల్లి కొంపకు కూడా సీబీఐ నోటీసులు వస్తాయి.. ఎంతవిర్రవీగావు జగన్ ముఖ్యమంత్రి దురాగతాలు అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది." అని ఉమా తేల్చిచెప్పారు.

చైతన్యరథం

# ఏడాది ఓపిక పట్టండి.. సబ్సిడీలు పునరుద్ధరిస్తాం

- రైతులకు నారా లోకేష్ హామీ



టిడిపి ప్రభుత్వం వచ్చాక గతంలో ఇచ్చిన సబ్సిడీలన్నీ పునరుద్దరించి రైతులను ఆదుకుంటాం. పెట్టుబడులు తగ్గించి వ్యవసాయం లాభసాటి అయ్యేలా చర్యలు తీసుకుంటాం. రైతులు అధైర్య పడకుండా ఒక్క ఏడాది ఓపిక పట్టండి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం మంత్రాలయం నియోజకవర్గం డి.బెళగళ్ వద్ద మిర్చిరైతు కర్రియ్యను యువనేత లోకేష్ కలిసి, ఆయన కష్టాలు తెలుసుకున్నారు. అన్నదమ్ములం కలిసి 5ఎకరాల మిర్చిపంట వేశాం. రూ.10 లక్షల పెట్టుబడి అయితే 2లక్షల దిగుబడి వచ్చింది. నల్లితెగులు వచ్చి పంట నాశనమైంది. కోత కూలీ, పరదాలు, తాలుకాయల ఏరివేతకే రూ.2లక్షల ఖర్చయింది. పండించిన పంటను బళ్లారి తీసుకెళ్లి అమ్ముకోవాల్సి రావడంతో అదనపు భారం పడుతోంది. గతంలో 28రకం ఎరువుల బస్తా రూ.1100 ఉంటే, ఇప్పుడు రూ.1900 అయింది. గతంలో ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి అయితే, ఇప్పుడు రెట్టింపు అయింది. పులిమీద పుట్రలా ఇప్పుడు కరెంటోళ్లు వచ్చి మోటార్లకు మీటర్లు పెడతామంటున్నారు. నిన్న రాత్రికూడా వర్షంపడి నానా అవస్థలు పడ్డాం, పట్టించుకునే నాథుడే లేడు. పరిస్థితులు ఇలాగే ఉంటే కొంతకాలానికి రైతు అనే వాడే ఉండడు అని ఆవేదన వ్యక్తం చేశారు. కర్రియ్య సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వ్యవసాయాన్ని పండుగ చేస్తానన్న ముఖ్యమంత్రి అన్నదాతలను నిండా ముంచే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు బిగించాలని చూస్తున్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోతే ఈ ప్రభుత్వం దున్నపోతుపై వాన కురిసినట్లుగా ఉందే తప్ప పట్టించుకోవడం లేదు. గతంలో మిర్చి రైతులకు పరదాపట్టలు, సబ్సిడీపై పురుగుమందులు అందజేశాం. ఎవరెంత వత్తిడి తెచ్చినా మోటార్లకు మీటర్లు పెట్టడానికి అంగీకరించొద్దు అని సూచించారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది: తంగిరాల సౌమ్య



గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి ఘటనలో బలవంతపు అరెస్టుకు గురై, బెయిల్‌పై విడుదలైన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణిని, కుటుంబ సభ్యులను హనుమాన్ జంక్షన్‌లోని వారి స్వగృహంలో నందిగామ మాజీ శాసనసభ్యురాలు, తంగిరాల సౌమ్య, తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కూరగంటి ప్రవీణ పరామర్శించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వైసీపీ పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్ల కాలంలో దాదాపు 500 మంది పైబడి మహిళలపై దాడులు జరిగితే ఏ ఒక్క కేసులో కూడా పురోగతి సాధించినట్లుగా గాని న్యాయం జరిగిన దాఖలాలు లేవని వాపోయారు. మహిళలకు కనీస భద్రత లేని దిశా చట్టాన్ని చూపిస్తూ జగన్ ఇంకా రాష్ట్ర మహిళలను మభ్య పెట్టాలని చూడటం నిజంగా అవివేకం అని అన్నారు. సాక్షాత్తు హోంశాఖ మంత్రులు మహిళలు అయిన రాష్ట్రంలో ఏ మహిళకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజానీకం వైసీపీని రాష్ట్రం నుంచి తరిమి కొట్టి.. సైకిల్ కి పట్టంకట్టనున్నారని ఆమె తెలియజేశారు.

# తాడేపల్లిలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆ పార్టీ నాయకుడు తుమ్మల లీల కుమార్ ప్రసాద్ సంయుక్త సహకారంతో 20 మంది చిరువ్యాపారులకు ఆకర్షణీయమైన టిఫిన్, తోపుడు, ఇస్త్రీ బళ్లను బుధవారం అందజేశారు. తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో 7 మందికి టిఫిన్ బళ్లు, 10 మందికి తోపుడు బళ్లు, ముగ్గురికి ఇస్త్రీ బళ్లను స్థానిక టీడీపీ నాయకులు అందజేశారు. తవ్వల నాంచారమ్మ (12వ వార్డు), తమ్మిశెట్టి గురవయ్య (10వ వార్డు), చందీ చిన్న (10వ వార్డు), గన్నెపూడి శివనాగేశ్వరరావు (7వ వార్డు), సంగం కాంతమ్మ(8వ వార్డు), బూదాల వెంకటమ్మ (4వ వార్డు), చెరుకూరి కోటయ్య (19వ వార్డు)లకు టిఫిన్ బళ్లు అందజేశారు. చిట్టూరి నసరయ్య (15వ వార్డు), పోతార్లంక నాగలక్ష్మి (20వ వార్డు), పైడిపళ్ళ సీతమ్మ (19వ వార్డు)లకు ఇస్త్రీ బళ్లు అందజేశారు. అన్నేపద్మ (3వ వార్డు), కటికల ఎస్తేరమ్మ (14వ వార్డు), కారసాల మరియదాసు (10వ వార్డు), షేక్ ఫాతిమా ఉన్నీసా (19వ వార్డు), ఇట్టా రమ ( 20వ వార్డు), ఉయ్యాల రోజా(6వ వార్డు), తుడిమెళ్ల బుజ్జీ (6వ వార్డు), నంబూల రమాదేవి (6వ వార్డు), కలవకొల్లు సామ్రాజ్యం(16వ వార్డు), పోలన రాజేశ్వరి (11వ వార్డు)లకు తోపుడు బళ్లు అందజేశారు. అద్దె బళ్లు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని, తమకు బండ్లు అందజేయాలని నారా లోకేష్, తుమ్మల లీలా కుమార్ ప్రసాద్‌లను కోరగా వారు స్థానిక నాయకుల చేతుల మీదుగా బళ్లను అందజేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుల సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తాడేపల్లి ప్రధాన కార్యదర్శి దార దాసు, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, అద్దంకి మురళీ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఒలేటి రాము, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణ, పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి సి.హెచ్ హరినాథ్, పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ కార్యదర్శి దర్శి హరికృష్ణ, మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నాగూల్ మీరా, మంగళగిరి నియోజకవర్గ టి.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు కె.టి.వి ప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ బి.సి సెల్ కార్యదర్శి పోటబత్తిన శ్రీను, మంగళగిరి తెలుగుమహిళ ఉపాధ్యక్షురాలు కృష్ణ, కార్యదర్శి కళ్యాణి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి మండవ గోపాలరావు, తెలుగు యువత అధ్యక్షులు జి. నాగేశ్వరరావు, పట్టణ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కమ్మం సాయి చందు, పట్టణ బి.సి సెల్ కార్యదర్శులు సి.హెచ్ సింహాచలం, పట్టణ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జి. అంకాల రావు, తెలుగు మహిళ అధ్యక్షురాల అన్నెం కుసుమ, కార్యదర్శి షేక్ బాజీ, మహిళ నాయకులు మాలిక, విశాల పాల్గొన్నారు.

# ఆదోనిలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం

- నారా లోకేష్ హామీ -



టిడిపి అధికారంలోకి రాగానే ఆదోనిలో మిర్చి రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం మంత్రాలయం నియోజకవర్గం లచ్చుమర్రి సమీపంలో పొలంలోకి దిగిన యువనేత లోకేష్ అక్కడ టమోటా, మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.బెళగల్ కు చెందిన రైతు తలారి హుస్సేన్ మాట్లాడుతూ ఎకరా టమోటా, ఎకరా మిర్చి నాటాను. కల్తీ విత్తనాల వల్ల టమోటా, మిర్చి రెండూ దెబ్బతిన్నాయి. మిర్చి మొక్కల్లో బుడ్డలు దిగి కాయ సైజు పెరగలేదు. దానికి తోడు తెగులు కూడా సోకింది. మొక్కలు తిప్పుకుంటాయేమోనని రూ.2 లక్షల దాకా పెట్టుబడి పెట్టా. అయినా ప్రయోజనం లేదు. టమోటా కూడా రూ.40 వేలకు పైగా పెట్టుబడి పెట్టా. కాపు సరిగా రాలేదు. కాయసైజు చిన్నగా ఉండటంతో బాక్సు రూ.60, రూ.70కి మాత్రమే కొంటున్నారు. రేటు లేకపోవడంతో టమోటా పంటను వదిలేశాం. రెండు పంటల మీద సుమారు రూ.3 లక్షల దాకా నష్టం వచ్చింది. ప్రభుత్వం నుంచి రూపాయి కూడా సాయం అందలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. నాణ్యమైన విత్తనాలు కూడా అందించలేని దౌర్భాగ్యస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉంది. రైతులు పంట నష్టపోతే పొలాల వద్దకు వచ్చి ఎన్యుమరేషన్ చేసే నాథుడే లేడు. రైతులకు నష్టపరిహారం లేదు. పంటలబీమాను గాలికొదిలేశారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

# వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- లచ్చుమర్రి గ్రామస్తులకు నారా లోకేష్ హామీ



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామనై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం మంత్రాలయం నియోజకవర్గం లచ్చుమర్రి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. టీడీపీ పాలనలో మా గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుష్కలంగా నీరందేది. నేడు మోటార్లు పనిచేయక, నీరందక, వ్యవసాయం నష్టదాయకంగా మారింది. ఇళ్లకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోవడంతో కేటగిరి మారి అధికంగా వస్తోంది. వంక పక్కన మాకు ఇళ్లు ఇవ్వడంతో వరదల సమయంలో ముంపుకు గురవుతున్నాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మా గ్రామంలో సిసి రోడ్లు, వీధి లైట్లు వేయలేదు. తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నాం. తుంగభద్ర నది పక్కనే ఉన్నా మాకు ఇసుక దొరకడం కష్టంగా మారింది. టిడిపి అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రైతులను ఆదుకునేందుకు టిడిపి హయాంలో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలన్నింటినీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడుబెట్టింది. గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ. సిసి రోడ్లు, 30లక్షల తాగునీటి కుళాయిలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# పేదలందర్నీ సంపన్నులను చేయటమే నా ధ్యేయం



(మొదటిపేజీ తరువాయి)

సత్తెనపల్లి లో జరిగిన భారీ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ జగన్ వంటి వ్యక్తి ప్రజాజీవితంలో వుండేందుకు అనర్హుడు అని విమర్శించారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో ఏం జరిగిందో ప్రజలు గుర్తుచేసుకోవాలి. పల్నాటి పులి మన కోడెల శివప్రాసద్. ఎవరికి భయపడని వ్యక్తి. అలాంటి వ్యక్తిని వేధించి ప్రాణాలు తీశారు. గోదావరి పెన్నా అను సంధానానికి నకిరకల్ లో శంకుస్థాపన చేయించిన వ్యక్తి కోడెల శివప్రసాద్

. అలాంటి మంచి వ్యక్తి సైకో సిఎం వల్ల ఆత్మహత్య చేసుకున్నాడు. అందుకు కారణం అయిన సైకో సిఎంను ఏమనాలి? అని ప్రశ్నించారు. ఇలాగే నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి చంపారు. నేను 14 ఏళ్లు సిఎంగా ఉన్నా, ఎప్పుడైనా ఇలాంటివి జరిగాయా? బాబాయిని గొడ్డలితో చంపేసి. నానా గడ్డి తిని నాపై ఆరోపణలు చేస్తావా? బాబాయిని చంపడంతో పాటు అతని క్యారెక్టర్ పైనా దారుణ వ్యాఖ్యలు చేశారు.

వివేకా హత్యపై సొంత చెల్లి వ్యాఖ్యలకు జగన్ సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. కోడి కత్తి డ్రామా ఆడిన జగన్ పై ఎన్ఐఎ స్పష్టంగా చెప్పారు. ఆ కేసులో నిందితుడికి టీడీపీతో సంబంధం లేదని చెప్పారు. వెంకటేశ్వర స్వామి దగ్గర ఉండాల్సిన పింక్ డైమండ్ మా ఇంట్లో ఉందని చెప్పారు. ఇలాంటి ఫేక్ నేత మనకు ముఖ్యమంత్రిగా వచ్చారు. అందుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేస్తున్నాం అని వివరించారు. నేను సిఎం అయిన తరువాత 16 వేల కోట్ల లోటు బడ్జెట్. అయినా చిన్న లోటు రాలేదు. నాడు ఉద్యోగులకు 42 శాతం ఫిట్మెంట్ ఇచ్చాను. అన్నా క్యాంటీన్ పెట్టాను. చంద్రన్న బీమా పెట్టాను. బడుగు వర్గాల సబ్ ప్లాన్ లు ఉన్నాయా ఇప్పుడు? అని ప్రశ్నించారు.

**నవరత్నాలు కాదు.. నవ మోసాలు**

జగన్ చెప్పినవి నవరత్నాలు కాదు...నవ మోసాలు. ఇచ్చేది 10 రూపాయలు...దోచుకునేది 100 రూపాయలు. ఒకప్పుడు పెట్రోల్ ధర 76, ఇప్పుడు 126 రూపాయలు. గ్యాస్ అప్పుడు 700 ఇప్పుడు1175. వంట నూనె అప్పుడు 85 రూపాయాలు. ఇప్పుడు 165 రూపాయాలు

. రిజిస్ట్రేషన్ చార్జీలు మళ్లీ పెంచాడు. కరెంట్ చార్జీలు 8 సార్లు పెంచాడు.300 రూపాయాలు ఉండే కరెంట్ చార్జీ 800 అయ్యింది. నేను నాడు విద్యుత్ చార్జీలు ఒక్క సారి కూడా పెంచలేదు. మద్యం రేట్లు అన్నీ పెంచాడు. నాసిరకం బ్రాండ్లు అమ్ముతున్నాడు అని చంద్రబాబు ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని దోచిన వ్యక్తి ఈ జగన్.....బాబాయిని చంపిన వ్యక్తి జగన్. ఆస్తిపన్ను ఏటా 15 శాతం పెంచుతున్నాడు. జగన్ పెంచుతూనే ఉంటాడు. మీరు మాత్రం సైలెంట్ గా ఉంటారు. నేను 149 రూపాయాలకు ఫైబర్ నెట్ ఇస్తే ఇప్పుడు 350 చేశాడు. నాడు ఇసుక ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు ట్రాక్టర్ 5 వేల రూపాయలు. లారీ ఇసుక 75 వేల రూపాయలు. మన ఊర్లో, మన నదిలో వచ్చే ఇసుక ఎందుకు ఇంత ధర. దేవుడి ఇచ్చిన ఇసుకపై వీళ్ల పెత్తనం ఏంటి? పక్క నియోజకవర్గంలో ఎమ్మెల్యే నెలకు 20 కోట్లు తాడేపల్లికి కప్పం ఇసుక దోచుకుంటున్నాడు అని ఆరోపించారు. మీకు ఇచ్చేది గోరంత. దోచుకునేది కొండంత అనేది ఆలోచించాలి. ఏ ఒక్క వ్యక్తి కూడా ఆనందంగా లేరు రాష్ట్రంలో

మన రాష్ట్రంలో రెండింతల ధరలు పెరగడానికి ఈ ప్రభుత్వమే కారణం చెత్త మీద పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి ఈ జగన్ అని విమర్శించారు. అమ్మఒడి అని చెప్పి ఒక్కరికే పథకం ఇస్తున్నాడు. ఒకప్పుడు అన్ని ప్రభుత్వాలు ఇచ్చే ఫీజు రీయింబర్స్ మెంట్ ను ఇప్పుడు వసతి దీవెన అంటున్నాడు. విద్యాదీవెన అంటున్నాడు. ఇవన్నీ గత ప్రభుత్వాలు ఇవ్వలేదా? ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల్లో పీజీ చేస్తున్న వారి సంఖ్య తగ్గిపోయారు. నాడు ఫీజు రీయింబర్స్మెంట్ కింద 16 లక్షల మందికి ఇస్తే ఇప్పుడు 10 లక్షల మందికే ఇస్తున్నాడు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణలలో పిజీ చదివే వారి సంఖ్యపెరిగింది. మన దగ్గర పిజీ చదివే వారి సంఖ్య తగ్గింది. పీజీ చెయ్యడానికి మన రాష్ట్రం నుంచి రెండు లక్షల మంది తెలంగాణకు వెళ్లారు. అమరావతిలో విద్యార్థుల కోసం విట్, ఎస్ఆర్ఎం, అమృత వంటి యూనివర్సిటీలు తెచ్చాను. మంగళగిరిలో ఎయిమ్స్ తీసుకువచ్చాను. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కేంద్ర విద్యాసంస్థలు తీసుకువచ్చాము అని వివరించారు. సైకోకు చదువు రాదు కాబట్టి మీరు కూడా ఎవరూ చదువుకోకూడదు అనేది అతని కోరిక. నా పిల్లలు బాగా చదువుకున్నారు. అందుకే అందరి పిల్లలను బాగా చదివించాలని నాకు ఉంటుంది అని చంద్రబాబు చెప్పారు. జగన్ నొక్కేది ఉత్తుత్తి బటన్. ట్యాంకర్ లో నీళ్లు ఉంటే ట్యాప్ లో నీళ్లు వస్తాయి. అప్పులు తెచ్చి సంక్షేమ కార్యక్రమాలు తేవడం గొప్పకాదు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగు దేశం పార్టీ. అంబానీ సోదరుల్లో ఒకరు పెద్ద వ్యాపారవేత్తగా నిలిచారు. ఇంకొకరు వ్యాపారంలో దెబ్బతిన్నారు. ఇప్పుడు తెలంగాణ, ఎపి కూడా అంతే. బాగా చేసుకున్న తెలంగాణ అభివృద్ధి చెందింది. ఎపి వెనుక బడింది. నాడు మనం చేసిన అభివృద్ధిని తెలంగాణ లో తరువాత వచ్చిన పాలకులు కొనసాగించారు అని వివరించారు. 2014 అధికారంలోకి వచ్చిన తరువాత విజన్ 2029 తయారు చేశాను. మనం అధికారంలోకి వచ్చి ఉంటే ఇప్పుడు ఎపి తెలంగాణ దేశంలో టాప్ స్టేట్స్ గా ఉండేవి అని చంద్రబాబు చెప్పారు. నాడు ముద్దులు పెట్టిన జగన్ ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నాడు. కోడెలకు వేధింపులు ప్రజా వేదిక కూల్చివేత అమరావతి నాశనంతో సైకో జగన్ పాలన సాగించాడు. ప్రజల అందరి కష్టాలకు కారణం జగనే. అందుకే సైకో పోవాలి. సైకిల్ రావాలి అని పిలుపునిచ్చారు. బెదిరింపులతో ప్రజల ఆస్తులు రాయించుకుంటున్నారు. పోర్టులు, ఆస్తులు, భూములు అన్నీ రాసిస్తున్నారు. బెదిరింపులకు భయపడి చాలా మంది ఆస్తులు వైసీపీ గూండాలకు అప్పగించారు. నాలుగేళ్లలో రూ. 2లక్షల కోట్లు దోపిడీ చేసిన సిఎం ఈ జగన్. మద్యంలో 40 వేల కోట్లు దోచుకున్నాడు. ఇసుక, మైనింగ్ ద్వారా దోచుకున్నాడు. చివరికి గంజాయి ద్వారా కూడా అక్రమ ఆర్జన చేస్తున్నాడు. వైసీపీ వచ్చిన తరువాత గంజాయి వాణిజ్య పంట అయిపోయింది. రేషన్ బియ్యం కూడా రీసైక్లింగ్...ఇదొక మాఫియా. ఎర్రచందనం, సిమెంట్, సెంట్ భూమి ద్వారా కూడా వేల కోట్లు దోచుకున్నాడు అని ఆరోపించారు. మరోవైపు రూ.5 లక్షల కోట్లు మీపై భారం వేశాడు. మీ పేరుతో రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేశాడు. ఆ అప్పులు కట్టాల్సింది మన ప్రజలే కదా. ఉత్తర ప్రదేశ్ లో మనకంటే పెద్ద రాష్ట్రం. కానీ మనకంటే తక్కువ అప్పు ఉంది అని తెలిపారు. ఈ ఏడాది సాగర్ నీరు ఈ ప్రాంతానికి ఇవ్వలేదు. నాడు నేను పట్టిసీమ కట్టి నీటి ఎద్దడి లేకుండా చేశాను. మనం ప్రాజెక్టు కట్టినా వీళ్లు నీరు ఇవ్వలేకపోయారన్నారు. నీళ్లడిగిన రైతులపై నరసారావు పేటలో అక్రమ కేసులుపెట్టారు. ఆ కేసులు మనం వచ్చాక ఎత్తేద్దాం. మనం అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేది. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. ఇరిగేషన్ లో డయాఫ్రం వాల్ అంటే తెలియని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి, నోరు ఉందని ఆంబోతులా రంకెలు వేస్తే లాభం లేదు అని ఆ మంత్రి తెలుసుకోవాలి పెదకూరపాడు. సత్తెనపల్లి రోడ్లు వేయలేని నువ్వు టీడీపీని విమర్శించే పెద్దమగాడివా? అని ప్రశ్నించారు. సైకో ముఖంలో ఆనందం కోసం రోజా పవన్ కళ్యాన్ ను, నన్ను ఈ మంత్రి విమర్శిస్తుంటారు అని చెప్పారు. నాగార్జన సాగర్ లో కాలువల ఆధునీకరణ కోసం నాడు 127 కోట్లు ఖర్చు పెట్టాం. ఈ ప్రాంతంలో 4 వేల పైచిలుకు టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేదు.స్థానికంగా రైల్ ఓవర్ బ్రిడ్జ్ అవసరం ఉంది. దాన్ని నిర్మించలేకపోయారు. పేరేచర్ల, సత్తెనపల్లి రోడ్డు అధ్వాన్నంగా ఉంది. ఆ రోడ్డు ఎందుకు వేయలేదు. 10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఒక్క రోడ్డు వేశారా? ఒక్క ప్రాజెక్టు కట్టారా? అని ప్రశ్నించారు. ఈ మంత్రి అంబటి రాంబాబు గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో అనిపిస్తుంది. సత్తెనపల్లి పట్టణంలో డ్రైనేజ్ పనికి వెళ్లి జిసి వర్గానికి చెందిన తురక అనీల్ అనే యువకుడు చనిపోయాడు. అతనికి వచ్చిన 5 లక్షల ఆర్థిక సాయంలో మంత్రి వాటా అడిగాడా లేదా?తల్లి దండ్రుల ఘోష కు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. కమిషన్ ఇవ్వలేదని 5 లక్షల రూపాయాల చెక్ వెనక్కి వెళ్లిపోయింది. దీనికి అంతా బాధపడాలన్నారు. పోలవరం కుడికాలువలో గట్లు కొట్టేస్తున్నారు. గట్లు మాయం అవుతున్నాయి. దీనిపై హైకోర్టు చీవాట్లు పెట్టింది. మరి మంత్రి దీనికి సమధానం చెవుతాడా అని అడుగుతున్నా. ఇలాంటి మంత్రి మనకు కావాలా? రాజు పాలెం మండలంలో మంత్రి అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్నారని వాళ్ల పార్టీనాయకులే కోర్టుకువెళ్లారు. నియోజవకర్గంలో అపార్ట్మెంట్ అయినా వెంచర్ వేసినా మంత్రికి వాటా ఇవ్వల్సిందే. అంబటి తమ్ముడు మొన్నటి వరకు చాలా యాక్టివ్ గా ఉన్నాడు. ఇప్పుడు ఎందుకు యాక్టివ్ గా లేడు అనేది మంత్రి చెప్పాలి? పేదల ఇళ్ల స్థలాల్లో వీళ్ల మనుషులు 10 కోట్లు కొట్టేశారు. కమిషన్ ఇవ్వలేదని ముగ్గు మిల్లులు మూత వేశారు అని ఆరోపించారు. సత్తెన పల్లిమీటింగ్ చూసిన తరువాత మీ స్పందన చూసిన తరువాత చెపుతున్నా మీ ఆగ్రహానికి వైసీపి చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయం. ఈ ప్రభుత్వంపై పోరాటానికి రండి. ధైర్యంగా ముందుకు రండి అని పిలుపునిచ్చారు. జాబు రావాలి అంటే బాబు రావాలి అని అంతా అంటున్నారు. యువత భవిష్యత్ బాగుండాలి అంటే టీడీపీ రావాలి. రాష్ట్రంలో 5 కోట్లమంది ఒక పక్కన ఈ సైకో జగన్ ఒక పక్కన అని చంద్రబాబు వెల్లడించారు.

చైతన్యరథం

# రైతులు, రైతు కూలీలతో చంద్రబాబు మాటా మంతీ







**చంద్రబాబు నాయుడు:-** ఏమ్మా ఎంత కూలీ ఇస్తారు ?

**రైతు కూలీలు:-** రూ. 350 సార్

**చంద్రబాబు నాయుడు:-** మరి ఆ డబ్బులు సరిపోతున్నాయా?

రైతుకూలీలు:- అసలు సరిపోవటం లేదు సార్ ...నిత్యవసర ధరలు, కరెంట్ బిల్లులు, గ్యాస్ ధరలు, ఆర్టీలు చార్జీలు, పిల్లల స్కూల్ ఫీజులు అన్నీ పెరిగాయి.

**చంద్రబాబు నాయుడు:-** కరెంట్ బిల్లు నెలకు ఎంత వస్తోంది?

రైతు కూలీలు:- ఇప్పుడు నెలకు రూ. 600 నుంచి రూ. 700 వస్తోంది సార్ , గతంలో కేవలం రూ. 200 నుంచి రూ. 250 వచ్చేది.

**చంద్రబాబు నాయుడు:-** ఎన్నికలకు ముందు జగన్ ఏమన్నాడు అమ్మఒడి ఇంట్లో అందరి పిల్లలకు ఇస్తాన్నాడా లేదా?

**రైతు కూలీలు:-** కేవలం ఒక్కరికే ఇస్తున్నార్ సార్, మొదటి సంవత్సరం రూ. 15 వేలిచ్చారు, తర్వాత రూ. 14 వేలిచ్చారు ఈ సంవత్సరం ఎంత ఇస్తారో, అసలు ఇస్తారో లేదో తెలీదు.

**చంద్రబాబు నాయుడు:-** అమ్మఒడి కేవలం ఒక్కరికే ఇస్తున్నారు,ఇంజనీరింగ్, గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వటం లేదు.

చంద్రబాబు నాయుడు:- ఏమ్మా మీకు పిల్లలు ఎంతమంది , వారు ఏం చదువుతున్నారు?

**రైతు కూలీలు:-** ఒక అబ్బాయి సార్ ...లండన్ లో చదువుతున్నాడు

**చంద్రబాబు నాయుడు:-** గుడ్....గతంలో విదేశీ విద్య ద్వారా విదేశాల్లో చదువుకునేవారికి ప్రభుత్వమే డబ్బులిచ్చేది.

**రైతు కూలీలు:-** అవున్ సార్..కానీ నేడు ఇవ్వటం లేదు. మా అబ్బాయి ఖర్చంతా మేమే భరిస్తున్నాం. మాకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వలేదు.

**రైతు కూలీలు:-** గతంలో మీరు పసుకు కుంకుమ అన్ని డ్రాక్రా గ్రూపులకు సమానంగా ఇచ్చారు. కానీ నేడు రుణమాఫీ మా గ్రామంలో కేవలం 10 గ్రూపులకే వచ్చింది. ఓసీలలకు అసలు రుణమాఫీ లేదంటున్నారు.

**చంద్రబాబు నాయుడు:-** జగన్ అందర్నీ మోసం చేశాడు. రైతు భరోసా రూ. 12,500 ఇస్తానని కేవలం రూ. 7500 ఇస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వటంలేదు. సబ్సిడీకి యంత్రపరికరాలు లేవు.

**రైతు కూలీలు:-** టీడీపీ ప్రభుత్వంలో కౌలు కార్డు ద్వారా రుణాలు తెచ్చుకుని పంటలు సాగు చేసేవాళ్లం , కానీ నేడు కౌలు రైతులకు రుణాలివ్వటం లేదు. పంట సాగు చేసి నష్టపోయినవారికి కాకుండా పంట నష్టపరిహారం భూ యజమానులకు ఇస్తున్నారు.

**చంద్రబాబు నాయుడు:-** టీడీపీ హయాంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చాం. రుణాలు అందించాం. కానీ నేడు జగన్ రెడ్డి కౌలు రైతుల్ని పట్టించుకోవటం లేదు. నేడు కౌలు రైతు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం 2 వస్థానంలో ఉంది.

**చంద్రబాబు నాయుడు:-** పేదల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నా.

**రైతు కూలీలు:-** సార్ ...రాజధాని వస్తే పరిశ్రమలు. పెట్టుబడులు వస్తాయి. అందరికి పని దొరుకుతుంది. అప్పుడే ఆర్థిక పురోగతి సాధిస్తాం. మా పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వస్తాయి. మా కళ్ల ముందే ఉంటారు.

**చంద్రబాబు నాయుడు:-** ఏమ్మా జగన్ పాలన ఎలా ఉంది. బటన్ నొక్కి డబ్బులిస్తున్నానంటున్నాడు.

**రైతు కూలీలు:-** రూ.5 ఇచ్చి రూ.10 తీసుకుంటున్నాడు సార్ ...

**చంద్రబాబు నాయుడు:-** మళ్లీ ఆయనకే ఓటేస్తారా?

**రైతు కూలీలు:-** లేదు సార్ .. మేమంతా మళ్లీ మీరే సీఎం కావాలని కోరుకుంటున్నాం. ఇక్కడున్నవాళ్లమంతా మీకే ఓటేస్తాం.

**చంద్రబాబు నాయుడు:-** ప్రభుత్వం అంటే ప్రజలకు మంచి చేయాలి తప్ప ప్రజల రక్తం త్రాగకూడదు. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదు. జగన్ ఇప్పటికే 8 సార్లు పెంచారు. గ్యాస్ రేట్లు పెంచారు. నేను దీపం పథకం తెచ్చా. మరుగు దొడ్లు నిర్మించాం. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేశాం. కానీ జగన్ రెడ్డి నాలుగేళ్లలో చేసిందేమీ లేదు.

# నాగార్జున నువ్వెంత నీ స్థాయి ఎంత? నీతో చంద్రబాబు నాయుడు చర్చకు రావాలా? : నక్కా ఆనందబాబు

మంత్రి మేరుగ నాగార్జున తాగిన మైకంలో తన స్థాయి మర్చి మాట్లాడుతున్నారు. నీతో చంద్రబాబు నాయుడు చర్చకు రావాలా? నువ్వెంత నీ స్థాయి ఎంత? నాలుగేళ్లలో మీ జగన్ రెడ్డి దళితులకు ఏం ఒరగబెట్టారో దమ్ముంటే సమాధానం చెప్పు? దళితులకు ఎవరు ఏం చేశారో చర్చిద్దాంరా నీతో చర్చకు నేను రెడీ. మీ ఇంటికి రమ్మంటావా తాడేపల్లిలో మీ పార్టీ ఆఫీస్‌కి రమ్మంటావా అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి దారి మళ్లించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై చర్చిద్దామా? మీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడిని చంపి డోర్ డెలివరి చేసిన ఘటనపై చర్చిద్దామా? వర ప్రసాద్ శిరోముండనంపై చర్చిద్దామా? లేక డా. సుధాకర్ మృతిపై చర్చిద్దామా? నాలుగేళ్లలో దళిత మహిళలపై జరిగిన అత్యాచారాలు, అఘాయిత్యాలపై చర్చిద్దామా? పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రి నారాయణ స్వామిని కించపరుస్తూ మాట్లాడిన మాటలపై చర్చిద్దామా? దళితులను లోకేశ్ అవమానించాడని వైసీపీ అసత్య ప్రచారం చేస్తూ నీచ రాజకీయాలు చేయడానికి సిగ్గనిపించటం లేదా? దళితులను అవమాన పరిచినట్లు నిరూపిస్తే రాజకీయాలకు నుంచి తప్పుకుంటాన్న లోకేశ్ గారి సవాల్ స్వీకరించే దమ్ము వైసీపీ నేతలకు ఉందా? లోకేష్ సవాల్‌ను వైసీపీ నేతలు, సాక్షి మీడియా స్వీకరించకుండా పారిపోయి పదేపదే అబద్దాలు మాట్లాడుతారా? జగన్ రెడ్డి తన దళిత ద్రోహాన్ని కప్పెట్టుకోవడానికి దళిత బాంధవులు, పేదల పెన్నిదుల్కైన నారా కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారు.

**దళిత ద్రోహి జగన్ రెడ్డి:**

తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన 27 దళిత పథకాలను రద్దు చేశారు. 12,000 ఎకరాల దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. 33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ రాజ్యాంగబద్ధ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించారు. కార్పొరేషన్ లను నిర్వీర్యం చేశారు. అంబేడ్కర్ విదేశీ విద్యను రద్దు చేశారు. అంబేడ్కర్ విదేశీ విద్యలో అంబేడ్కర్ పేరు తొలగించింది జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్‌ను అవమానపరిచారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు రుణాలను కుదించి నామమాత్రం చేశారు.భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) రద్దు చేశారు. 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఇన్నోవాకార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.

**దళిత బాంధవుడు, పేదల పెన్నిధి చంద్రన్న:**

అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమీషన్‌ను 2001 లో చంద్రబాబు నియమించారు. ఆ కమిటీ చేసిన 42 సిఫారసులు అమలు కోసం 18 జీఓలను విడుదల చేసిన దళితబాంధవుడు. ఎస్సీ రిజర్వేషన్లను 14 శాతం నుంచి 15 శాతంకు, ఎస్టీ రిజర్వేషన్లను 4 శాతం నుంచి 6 శాతంకు పెంచింది టిడిపి ప్రభుత్వం. అంబేడ్కర్‌కు భారతరత్న అవార్డు ఇచ్చింది ఎన్.ఆర్ కన్వీనర్‌గా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం. బాలయోగి లోక్‌సభ స్పీకర్‌గా. ప్రతిభాభారతి శాసనసభ స్పీకర్‌గా చేసింది చంద్రన్న.కె.ఆర్ నారాయణ్ రాష్ట్రపతిగా ప్రతిపాదించింది చంద్రన్న. మహేంద్రనాథ్‌ను తొలి దళిత ఆర్థిక మంత్రిగ చేసింది ఎన్టీఆర్. కాకి మాధవరావు తొలి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించింది చంద్రన్న ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించింది చంద్రన్న. భూమి కొనుగోలు పథకం విస్తృతంగా అమలు చేసింది చందన్న. గృహ నిర్మాణంలో దళితులకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టింది చంద్రన్న. అంబేడ్కర్ విదేశీ విద్య పెట్టింది చంద్రన్న. దళితులకు ఇన్నోవా కార్లు ఇచ్చి స్వంత కాళ్లపై నిలబెట్టింది చంద్రన్న. 7 డిఎస్సీలు నిర్వహించి వేలాది మంది దళితుల్ని ఉపాధ్యాయులుగా చేసింది చంద్రన్న అమరావతిలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహంతో పాటు లైబ్రరీ, కన్వెన్షన్ హాలు, స్మృతివనం ఏర్పాటు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు పెట్టింది చంద్రన్న రెసిడెన్షియల్ స్కూళ్లు విస్తృతంగా చేసింది చంద్రన్న. నాలుగేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వంపై



దళితులపై అనేక నేరాలు-ఘోరాలకు పాల్పడింది. దీంతో దళితుల్లో జగన్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతున్నది. దాన్ని కప్పెట్టుకోవడానికి నారా చంద్రబాబు నాయుడిపై, దళిత శాసనసభ్యుడు బాలవీరాంజనేయస్వామిపైన, ఎన్.ఎస్.జీ కమేండోసపై దాడి చేసి వారి కాల్పుల్లో దళితులను బలిపెట్టి శవరాజకీయం చేయడానికి జగన్ కుట్ర చేశాడు. అది బట్టబయలవ్వటంతో వైసీపీ మంత్రులు చేత కారు కూతలు కూయిస్తున్నారు. ఇంకోసారి వైసీపీ నేతలు దళితుల గురించి మాట్లాడితే తోలు తీస్తామని నక్కా ఆనందబాబు ఆరోపించారు.



రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణం జోక్యం చేసుకొని పరిస్థితులను చక్కదిద్ది, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర టీడీపీ ప్రతినిధి బృందం గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సింగిల్ సింహం అనేది ఒట్టిదే. పేదల ద్రోహి జగన్. పేదల పెన్నిధి చంద్రన్న. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజల్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు చైతన్యవంతులయ్యారు. ఇక రెండో ఛాన్స్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా లేరు.
- కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి



## గడిచిన నాలుగేళ్లలో ప్రజల ప్రయోజనాల కోసం శాశ్వత నిర్మాణాలు చేపట్టారా : కోళ్ల లలిత



గడిచిన నాలుగేళ్లలో ఇటు వంటి ప్రజల ప్రయోజనాలు కోసం శాశ్వత నిర్మాణాలను శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఎక్కడైనా చెప్పట్టారా అని శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే చేసిన అభివృధి శూన్యం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్ భాగంలో శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని జామి మండలం. గొడుకొమ్ము గ్రామ పంచాయతీలో వాడా వాడాల చంద్రన్న బాట కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్డు నిర్మాణం గ్రామం ప్రజల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రయాణం సౌలభ్యం కోసం నిర్మాణంను 2018 లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో నేను శాసనసభ్యురాలు గా ఉన్న సమయంలో గొడుకొమ్ము వైపు గ్రామాల ప్రజల రవాణా అవసరాల కారణంగా సీసీ రోడ్డు నిర్మాణంను నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు 12 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన శిలాఫలకం వద్ద సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధి పై శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్. మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

## వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం : కిడారి శ్రావణ్



పీవీటీజి సోదరుల గ్రామాలలో నిజమైనా అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన కనీసం అభివృద్ధి శూన్యమని ఎక్కడ చుసిన అభివృద్ధి కుంటుపడిందని అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వాపోయారు. అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ సోడా గ్రామంలో మరియు మొట్టుజోరు పంచాయతీలో టిడిపి మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సోడా గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ హయాంలో సీసీ రోడ్డు శాంక్షన్ అయిందని కానీ ఎన్నికలు రావడంతో సీసీ రోడ్డు ఆపేసి వైసీపీ ప్రభుత్వంలో కనీసం నిర్మాణం చేపట్టలేదని వర్షం పడితే తిరగలేని స్థితి బురద మాయంగా మారుతుందని గ్రామంలో గత టీడీపీ ప్రభుత్వంలో ఉచిత మేకలు, కోళ్లు ట్రికర్ రుణాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వనిదేనాని కనీసం డ్రైనేజీ. మంచినీటి సమస్య తీర్చలేని దుస్థితి నెలకొందనీ నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ లేని పరిస్థితి జీవో నెంబర్ 3 రద్దు చేసిన దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం సోడా గ్రామంలో సమస్యలను సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వన్ని కిడారి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేసారు.

# పేర్లు మార్చు బటన్లు నొక్కుడు జగన్‌కు అలవాటు : పీతల సుజాత

టీడీపీ అందించిన పథకాలకు పేర్లు మార్చి మోసపు బటన్లు నొక్కడం జగన్ పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి పీతల సుజాత దుయ్యబట్టారు. బుధవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పాలిచ్చే ఆవుని కాదని ఎగిరి తన్నే దున్నపోతుని తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారు. చంద్రన్న పాలనలో ఒక్కో విద్యార్థి రూ.19.500 లబ్ధ పొందగా వసతి దీవెనలో లబ్ధి కేవలం రూ.15వేలే. విదేశీ విద్యకు చంద్రన్న 4,923 మంది విద్యార్థులను పంపగా జగన్ రెడ్డి పంపింది 213 మందినే. ఫీజ్ రీయంబర్స్ మెంట్ చంద్రన్న 16 లక్షల మందికి ఇవ్వగా జగన్ దాన్ని 10 లక్షల మందికి కుదించారు. చంద్రన్న పాలనలో నాణ్యమైన విద్యలో దేశంలో రాష్ట్రం 3వ స్థానంలో ఉండగా జగన్ పాలనలో 19వ స్థానానికి పడిపోయింది. జీవో 77తో నాన్ కన్వీనర్ కోటాలో చేరిన పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ ఎగనామం పెట్టారు. 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీనిచ్చి, జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. 7 డీఎస్సీల ద్వారా చంద్రబాబు 1.50 లక్షలకు పైగా ఉపాధ్యాయ నియామకం చేయగా జగన్ రెడ్డి ఒక్క డీఎస్సీ జరపలేదు. చంద్రబాబు 6 లక్షల మందికి రూ.2వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వగా జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. జగన్ రెడ్డి చెప్పిన పులి పిట్ట కథ ఆయనకే వర్తిస్తుంది. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్ దిట్ట. టీడీపీ అందించిన పథకాలకు పేర్లు మార్చి విడతల వారీగా మోసపు బటన్లు నొక్కడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింది. వసతి దీవెన పథకం కింద ఐటీఐ విద్యార్థులకు రూ.10వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ.20వేలు అమలు చేస్తాన్నారు. అంటే సరాసరి ఏడాది రూ.15వేలు చొప్పున హామీనిచ్చారు. వాస్తవానికి ఏడాదికి 2 దఫాలకు గాను కేవలం ఒక్క దఫా మాత్రమే అమలు చేస్తూ విద్యార్థులను నయవంచనకు గురి చేస్తున్నారు. ఇప్పటి వరకు 4 ఏళ్లల్లో 8 సార్లకు బదులు కేవలం 4 సార్లు మాత్రమే అమలు చేశారు. మిగిలినవి ఎందుకు అమలు చేయలేదు జగన్ రెడ్డి చెప్పాలి. రాష్ట్రంలో ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇతరత్రా కోర్సుల్లో సుమారు 15లక్షల మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారు. వారికి సుమారు రూ.2,500 కోట్లు వసతి దీవెన కింద చెల్లించాలి. కానీ తొలి విడత కింద సగం నగదు విడుదల చేసి, రెండో సగం ఆపేస్తున్నారు. అంటే విద్యార్థుల వసతి దీవెనలో ప్రభుత్వం ఏటా రూ.1300 కోట్లు మిగుల్చుకుంటోంది. ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలు నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారు. దీనితో 1.7 లక్షల మంది చదివే పీజ్ విద్యార్థుల్లో 80 శాతం మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్, వసతి దీవెన రద్దు చేయడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈ పథకం నిలిపివేతతో ఉన్నత చదువులు చదవాలనుకునే వారి కల కలగానే మిగిలిపోయింది. ఏడాదికి 4 విడతలుగా అమలు చేస్తున్న ఫీజ్ రీయంబర్స్ మెంట్ 2021-22లో ఒక విడత, 2022-23లో 3 విడతల ఫీజ్ రీయంబర్స్ మెంట్ అమలు చేయలేదు. టీడీపీ ప్రభుత్వం ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ అమలు చేస్తే జగన్ రెడ్డి 10 లక్షల మందికి కుదించారు. దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు మోసం చేశారు. కేంద్రం విడుదల చేసిన ఉన్నత విద్యపై జాతీయ సర్వే 2020-21 ప్రకారం 2016-17లో 2,54,650 మంది విద్యార్థులు రాష్ట్రంలో పీజీ చదవగా, 2020-21 నాటికి ఆ సంఖ్య 1,95,814కు తగ్గిపోయింది. అంటే దాదాపు 58,836 మంది విద్యార్థులు



ఉన్నత చదువులకు దూరం చేశారు. అంతే కాకుండా అసర్ నివేదిక ప్రకారం విద్యా ప్రమాణాలు పడిపోయాయి. నీతిఆయోగ్ ప్రకారం టీడీపీ హయాంలో 3వ స్థానంలో ఉండే రాష్ట్రం జగన్ రెడ్డి 19వ స్థానానికి దిగజార్చారు. రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన రాయలసీమ క్యాన్సర్ గడ్డ జగన్ రెడ్డి. తాను ఒంటరి వాడు అనేది పచ్చి అబద్ధం. ఆయనకు సాక్షి మీడియా ఎస్టేట్, అబద్దాల కాలుష్యం వెదజల్లే పేకే సోషల్ మీడియా, అలాగే చీకటి పొత్తులు, ధన రాసులు, రౌడీమూక పుష్కలంగా ఉన్నాయి. సింగిల్ సింహం అనేది ఒట్టిదే. పేదల ద్రోహి జగన్ రెడ్డి పేదల పెన్నిధి చంద్రన్న. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజల్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు చైతన్యవంతులయ్యారు. ఇక రెండో ఛాన్స్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా లేరు. జగన్ కు ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు.



తెలుగుదేశం పార్టీ విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పుట్టినరోజు సందర్భంగా ప్రణయ్ మరియు సుంకరి శ్రీనివాసరావు తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో రింగురోడ్ సాయిబాబా టెంపుల్ వద్ద సుమారు వందమందికి పైగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీసాల సూరిబాబు, రామప్పడు, గుప్తా, బలివాడి రవి, జనార్ధన్, సత్యనారాయణ రాజు , స్వామి మాడుగుల భానుప్రకాష్,రాజు(ఆర్.ఎం.పి)తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# గోదావరి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వ అసమర్థ విధానాలతో నూతన పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగింది. అన్ని వర్గాల ప్రజలు, ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అని వాపోతున్నారు.
- గన్ని వీరాంజనేయులు, ఏలూరు టిడిపి అధ్యక్షులు

## సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు : గొల్లపల్లి





సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుట ద్వారా రాజకీయాలలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లక్కవరం యం జి గార్డెన్స్ లో జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో చంద్రబాబు నాయుడు కి మించిన నాయకుడు దేశంలో ఏ ఒక్కరూ లేరని అన్నారు. అదే ఆశక్తి తో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో ఆర్ టి యస్, బాట్, మన టీడీపీ ఐటీడీపీ వంటి ఆప్ లను ప్రవేశపెట్టి టిడిపి కార్యకర్తల తో ఉత్సాహాన్ని పార్టీని అన్ని విధాలా సమరోత్సాహంతో ముందుకు నడిపిస్తున్నారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఇంటిగ్రేటె డ్ శిక్షణ ద్వారా అనేక ఫలితాలు పొందబోతున్నామని అన్నారు. ఈ ఓటర్ వేరిఫికేషన్ ద్వారా వైస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గాలను కొంత వరకు అతికట్టవచ్చని గొల్లపల్లి అన్నారు. యూనిట్ ఇన్చార్జ్ లు, బూత్ కమిటీ కన్వీనర్లు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురం నియోజకవర్గములో పర్యటించిన జ్యోతుల నవీన్



టిడిపి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ బుధవారం పిఠాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనతో పాటు టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. నవీన్ మాట్లాడుతూ తనను కాకినాడ పార్ల మెంటు అభ్యర్థిగా బలపరిచాలని నాయకుల అందరి ఆశీస్సులు ఇవ్వాలి అని కోరారు. అలాగే పిఠాపురం నియోజకవర్గము ప్రజలకు తన కుటుంబానికి మంచి సంబంధం ఉందని, తనకు తవ తండ్రి జ్యోతుల నెహ్రూకు అభిమానులు ఎక్కువగా ఉన్నారని పిఠాపురం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకూ అభివృద్ధి విషయంలో వెనకంజ వేయకుండా మనమంతా కలసి కృషి చెయ్యాలి అని అన్నారు.

## గోకవరంలో టిడిపి యూనిట్ సభ్యులకు శిక్షణా తరగతులు



స్థానిక గోకవరం రోడ్డులో గల సాయి బాలా జీ ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట నియోజ కవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లం పూడి, గోకవరం మండలాల తెలుగుదేశం పార్టీ క్లస్టర్, బూత్, యూనిట్ కమిటీల శిక్షణా తరగతులు నిపుణుల పర్యవేక్షణలో ఎల్ఈడి వాల్ ద్వారా సోషల్ మీడియా ఉపయోగాలు వాట్సప్ గ్రూపులు ఎజెండా లు వంటి ఎన్నో సామాజిక మాధ్య మాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుటుంబ సాధికారిక కమిటీ సభ్యులు చేయవలసిన పనులు టిడిపి రాష్ట్ర కార్యాల యం నుండి విచ్చేసిననిపుణులు వివరంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా ఈ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలన ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పార్టీ వారు ఏ విధమైన నిర్దేశాలిస్తే ఆ విధమైన నిర్దేశాలతో పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా కొత్తగా నియమించబడ్డ కుటుంబ సాధికారిక సభ్యులు ద్వారానే తెలుగుదేశం పార్టీ అధికారం రావడం తధ్యమని ఆయన అన్నారు.

## పన్నుల రూపంలో ప్రజల శ్రమను దోచుకున్న జగన్ వనమాడి కొండబాబు



జె-టాక్స్ లతో రాష్ట్ర ప్రజల శ్రమను వైసిపి ప్రభుత్వం జగన్ రెడ్డి దోచుకుంటు న్నారని కాకినాడ సిటీ వనమాడి కొండబాబు విమర్శించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 28 వ డివిజన్ నందు పర్యటించి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానిక ప్రజలకు కరపత్రాన్ని అందించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మితిమీరిన ధరలతో ప్రజలు, వ్యాపార స్తులు కుదేలయ్యారని, రాష్ట్రంలో ఏమి కొనాలన్నా, ఏ వ్యాపారం చేయాల న్న ముందు జె-టాక్స్ కట్టవలసిన పరిస్థితి దాపురించిందని, ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.



పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోట పట్టణం రైతు భవనం నందు శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి, పెద్దాపురం పరిశీలకులు వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, రాజా సూరిబాబు రాజు, క్లస్టర్ ఇంచార్జ్‌లు యూనిట్ ఇన్చార్జిలు, భూత్ ఇన్చార్జిలు మరియు మండల కమిటీ నాయకులు,గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు.

## గోకవరంలో ఇంటింటా ప్రచారంలో జ్యోతుల నెహ్రూ



గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో మీ భవిష్యత్ మా బాధ్యత అంటూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మూడవరోజు ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్నాని నాకు ఒక అవకాశం కల్పిస్తే ఈ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని మీ భవిష్యత్తు నా బాధ్యత అంటూ మూడవరోజుప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.



డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం నడవపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం క్లస్టర్ 4 ఇంచార్జ్ వడింపల్లి సుబ్బరాజు యూనిట్ ఇందార్జ్ పాకలపాటి త్రినాద్ వర్మ

## రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేస్తున్న జగన్ : గన్ని



రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేస్తున్న జగన్ ను ఇంటికి పంపించే సమయం వచ్చిందని ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. ఉంగుటూరు మండలం అప్పారావుపేట, తల్లాపురం గ్రామాలలో జరిగిన ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి మరియు రచ్చబండ కార్యక్రమంలో గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుని పార్టీ ఇచ్చిన నమూనాలో వ్రాసుకున్న గన్ని, జగన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం కుదేలయింది. జగన్ అప్పుల అప్పారావు మాదిరిగా ఉన్నాడని, దొరికిన కాడికి అప్పులుచేస్తు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు. అన్నింట మీద పన్నులు వేస్తూ జగన్ తుగ్లక్ లెక్క ప్రవర్తిస్తున్నాడు. మనందరం ఏకొన్మకులై జగన్ ను రాష్ట్రం నుంచి తరిమెద్దాం, జగన్ కు ఎంతసేపూ తన బందువులును కేసులలో నుంచి బయట పడేయడానికి సమయం సరిపోతుందని, పాలనకు సమయం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

పేదలు ఆకలితో బాధపడకూడదనే మంచి ఆలోచనతో టిడిపి ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే, టిడిపికి, చంద్రబాబుకి మంచి పేరు వస్తుందనే అక్కసుతో వాటిని మూసేసిన దుర్మార్గమైన ప్రభుత్వం వైయస్సార్సీపి ప్రభుత్వం.
- బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు



# బందర్‌ను లూటీ చేస్తున్న పేర్ని

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ మండిపాటు



బందర్‌ను మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు పేర్ని నాని హెూల్‌సేల్‌గా లూటీ చేస్తున్నాడని, టీడీపీ ప్రభుత్వం భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా)ని ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ముడా సంస్థను నిర్వీర్యం చేశారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో కొనకళ్ల నారాయణరావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తాజాగా ముడా అధికారులు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లో అనేక అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తుందని, మల్టీ పర్పస్ జోన్లు లేకుండా 90% రెసిడెన్షియల్ జోన్ గా మార్చారని, దీని వలన భవిష్యత్తు తరాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ తయారీ అంతా లోపభూయిష్టంగా ఉందన్న కొల్లు ప్రైవేట్ ఆస్తులను దోచుకునేలా మాస్టర్ ప్లాన్ ని తయారు చేశారని మండిపడ్డారు. లోపభూయిష్టంగా ఉన్న మాస్టర్ ప్లాన్ ను మరోసారి తయారు చేయాలని లేదంటే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పూర్వం అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్యంలో గుర్తింపు పొందిన మచిలీపట్నం నగరానికి పూర్వవైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేసిందన్నారు. టీడీపీ ఎంతగానో పోరాడి సాధించిన మచిలీపట్నం పోర్టులో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం చక్కటి మాస్టర్ ప్లాన్ రెడీ చేసిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన వైసీపీ వారికి అనుకూలంగా ఉండే విధంగా ప్లాన్ లో మార్పులు చేశారని, నేషనల్ హైవేని అనేక నదులకు అనుసంధానం చేస్తూ పోర్టుని కలపాల్సిందిపోయి, రోడ్ల విస్తరణకు కనీసం ప్రాధాన్యత లేకుండా చేశారని మండిపడ్డారు. ఓడరేవు దగ్గరలో పరిశ్రమలకు భూమి కేటాయించకుండా ఎక్కడో దూరంగా భూములు కేటాయించడం దారుణమన్నారు. మాస్టర్ ప్లాన్‌పై ప్రజలతో చర్చించి ముడా అధికారులు నిర్ణయం తీసుకోవాలని కొనకళ్ళ డిమాండ్ చేశారు. గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, పిప్పల్ల కాంతారావు,రాళ్ల కొట్టు రాము,దేవరపల్లి అనిత, వాలిశెట్టి తిరుమలరావు, కోస్తా మురళి, లెంకేసెట్టి నీరజ,కరెడ్ల సుశీల,గోకుల్ శివ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

తాడికొండ నియోజకవర్గం మేడికొండూరులో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు సత్తెనపల్లిలోని అయ్యప్పస్వామి గుడి వద్ద నుండి ప్రారంభమయ్యే రోడ్ షో నందిగామ అడ్డరోడ్డు, కంటిపూడి మీదగా కొర్రపాడు వద్ద గుంటూరు జిల్లా పరిధిలోకి ప్రవేశిస్తుందన్నారు. భీమినేనివారిపాలెం, మేడికొండూరు చేరుకొని సాయంత్రం 5.00 గంటల నుండి 6.30 గంటలవరకు గుడ్లపాలెం వరకు భారీ రోడ్ షో అనంతరం రాత్రి 8.00 గంటల నుండి 9.30 వరకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిల్చేందుకే చంద్రన్న పర్యటన

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తాడికొండ నియోజకవర్గ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఆలపాటి రాజా, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, దారు నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బొండా' ఆర్థికసాయం



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని వాంబే కాలనీకి చెందిన దివ్యాంగుడు దూరి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు టిడిపి కార్యకర్తల ద్వారా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలుసుకున్నారు. స్పందించిన ఆయన బుధవారం నాగరాజు కుటుంబానికి 2 నెలలకు సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్లి అందించారు.

# రైతులు నష్టపోతున్నా పట్టించుకోరా?

### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులో మొక్కజొన్న కల్లాలను మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక రైతులు మరియు పార్టీ నేతలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నీరివ్వకపోయినా బోర్ల కిందనే రైతులు ఆరుగాలం కష్టపడి మొక్కజొన్న పంట పండించారు. 40-45 బస్తాలు రావాల్సిన దిగుబడులు సగానికి పడిపోయాయి. ఇప్పుడు ప్రభుత్వం దళారులతో సిండికేట్ అవ్వడంతో నష్టాలు తప్పడం లేదు. 'మార్క్ఫెడ్ ఎందుకు రంగంలోకి దగలేదు.? ఎకరాకు 20వేలు పోతున్నాయి... ఇదీ దళారీ ప్రభుత్వమా?' అంటూ ప్రభుత్వంపై ఆయన ఫైర్ అయ్యారు. చింతలపూడి ఎత్తిపోతల ద్వారా మూలపాడు మేజర్‌లోకి గోదావరి నీళ్ల వచ్చేవని, దీంతో 20 బస్తాలు పెరిగేవని ఇప్పుడు వాటిని నాశనం చేశారన్నారు. గతంలో 4 కేజీల విత్తనాలు 16 నుండి 17వందలకు కొన్న పరిస్థితి నేడు క్వింటాకు ఆ రేటు రావడం లేన్నారు. ఎమ్మెల్యే, మంత్రి, సీఎం స్పందించాలి.. లేదంటే మొక్కజొన్న రోడ్డు మీద పోసి నిరసన చేస్తామని' హెచ్చరిస్తున్నాను

## తిరువూరులో ఇంటిగ్రేటెడ్ శిక్షణ

స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం నాయకులు. కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరువూరు టిడిపి ఇంచార్జ్ దేవదత్, తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు పాల్గొని మన టీడీపీ యాప్ గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తాళ్లూరు రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోంది. 296వ రోజు జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల వితరణతో అన్న క్యాంటీన్ నిర్వహించారు.

# 'నీకు చేతనైతే గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించు'

### తిరువూరు ఎమ్మెల్యేకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి దేవదత్ సవాల్




గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, 'నీకు చేతనైతే తిరువూరులో గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించు రక్షణనిధి' అంటూ స్థానిక ఎమ్మెల్యేకు టీడీపీ తిరువూరు నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్ సవాల్ చేశారు. గంజాయి అక్రమ రవాణాని నిరసిస్తూ పట్టణంలోని బుధవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి బోసుబొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ తలపెట్టగా ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. పోలీసులు ఈ కార్యక్రమాన్ని ఆపడంతో "పోలీసులను అడ్డుపెట్టుకొని శాంతియుతంగా చేస్తున్న ధర్నాను పోలీసులను అడ్డుపెట్టుకొని అణచివేస్తావా.. ఖబడ్దార్ ఎమ్మెల్యే' అంటూ హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి రాగానే తిరువూరులోని గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని తెలియజేశారు. సతీష్, హరిచరణ్ పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కోరారు సత్యనారాయణ ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంట కోతకు వచ్చిన సమయంలో అకాల వర్షాలు కురవడంతో పంట నేలరాలిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ సిసిఐ ద్వారా క్వింటా మొక్కజొన్నకు రూ.1962లు చెల్లించస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు ఎక్కడ ప్రభుత్వం కొనుగోలు చేపట్టలేదన్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు రైతుల నుంచి తక్కువ ధర రూ.1.400లకు కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే, ఇరిగేషన్ శాఖలో తప్పు జరగలేదని భావిస్తే మంజూరైన పనులు, ఆక్రమణలు, ఖర్చు వివరాలు ఇవ్వండి.ఏ సమస్య లేవనెత్తినా అసభ్యంగా తిట్టుకోవడం తప్ప సమాధానం చెప్పిన పాపానపోలేదు.
- కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు ఇంఛార్జి

## భారీ కుంభకోణాన్ని నిరసిస్తూ ర్యాలీ, నిరసన కార్యక్రమం



నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖలో జరిగిన వందల కోట్ల భారీ కుంభకోణాన్ని, అధికారుల తీరును నిరసిస్తూ మాజీ మంత్రి పోలీస్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయం వద్ద నుండి ఇరిగేషన్ శాఖ కార్యాలయం వరకు టీడీపీ నాయకులతో ర్యాలీగా వెళ్లి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జిల్లాలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయి. జిల్లాలో వైసీపీ నేతలు సృష్టిస్తున్న అనేక సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చామన్నారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలన లో ఇరిగేషన్ శాఖ లో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగింది. ఇరిగేషన్ శాఖ కు సంబంధించి చిన్న కాగితం సమాచారం ఇవ్వాలన్నా అధికారులు భయంతో వణికిపోతున్నారన్నారు. ఇరిగేషన్ శాఖ లో గత నాలుగేళ్లుగా ఏ పనులను మంజూరు చేశారు, ఎంత ఖర్చు చేశారు అని ప్రశ్నిస్తే జిల్లా ఇరిగేషన్ శాఖలో సమాచారం ఇచ్చే నాథుడే లేడని ఆయన వాపోయాడు. పత్రికా విలేకరుల సమావేశాలు పెట్టి తొడలు కొట్టడం, టిడిపి నేతలను విమర్శించడం కాదు. ఇరిగేషన్ శాఖలో మేము కోరిన సమాచారాన్ని ఇవ్వండి. లేదా అవినీతిపరులమని ఒప్పుకోండి అని అన్నారు.

## టిడిపిలోకి చేరిన 24 కుటుంబాలు



ఆర్.ఆర్.పాలెం గ్రామంలో, 24 కుటుంబాల వారు, వైసీపీని వీడి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు. నాగేశ్వరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి పరిపాలనలో అభివృద్ధి ఏమీ జరగడం లేదని, తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చి, చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడు తుందన్న నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. గ్రామానికి చెందిన కేతినేని చెన్నకేశవులు, మోహన్ రావు, కొండయ్య, మహేష్, హరి బాబు, నవీన్, కనకాద్రి, మహేష్, హరికృష్ణ, సింగమనేని గోపాల్, బొగ్గవరపు రవి, మాల్యాద్రి, కామినేని మాల్యాద్రి, మధు, అనుమసాని మాచర్ల, యడ్లపల్లి మాల కొండయ్య, షేక్ సుభాని, షేక్ పెద్దబ్బాయి, నాగూర్, ఖాజావలి, బోడా వెంకటేశ్వర్లు, చినకోటేశ్వరరావు, పూరిమిట్ల పిచ్చయ్య, చొప్పర మాలకొండయ్య కుటుంబాల వారు పార్టీలో చేరారు. కొత్తగా చేరినవారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గతంలో ఉన్న నాయకులతో కలిసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాగేశ్వరరావు సూచించారు. మీ అందరికీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి మరియు టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి, ఉపయోగాలు, విధానాల గురించి ట్రైనర్ లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకట స్వామి టీడీపీ ముఖ్య నాయకులు, యూనిట్ ఇంచార్జి లు,క్లస్టర్ ఇంచార్జి లు మరియు బూత్ ఇంచార్జి లు, ట్రైనర్ లు ముస్తాఫ,సూహేల్ రాన,మహబూబ్ బాషా,సుధాకర్,ముర్తుజ వలి పాల్గొన్నారు.

## వైసిపికి సెల్ఫీ ఛాలెంజ్ చేసిన అడుసుమల్లి



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని దూబుగుంటలో 07/08/2018న ఏపీజే అబ్దుల్ కలాం ట్రిబుల్ ఐటీని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 205 ఎకరాలు కేటాయించి శంకుస్థాపన కూడా చేయడం జరిగినది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాలు అయినా ఏపీజే అబ్దుల్ కలాం ట్రిబుల్ ఐటీ విషయంలో దోబూచులాడుతూ ఉంది. మీరు ఎప్పటికీ పూర్తి చేస్తారని రాష్ట్ర టిడిపి విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి సెల్ఫీ చాలెంజ్ చేస్తున్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కృషి చేయాలి : ఉమామహేశ్వరనాయుడు



జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపెందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పిలుపునిచ్చారు. గత మూడు రోజులుగా నుంచి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి తాడిపత్రిలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి నిరాహార దీక్షకు దిగారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలోనే గత మూడు రోజుల నుంచి జెసి ప్రభాకర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కరించాలని నిరసన చేపట్టినప్పటికీ ఇంతవరకు జిల్లా కలెక్టర్ కాని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కానీ స్పందించకపోవడం దారుణం అన్నారు. టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని అధికారాలు ఇచ్చి, వారి విధులు,హక్కులు భంగం కలగకుండా పార్టీలకు అతీతంగా కచ్చితంగా పనిచేయిందారని గుర్తు చేశారు కానీ నేడు జగన్ రెడ్డి పాలనలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు వేధిస్తూ వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనమే తాడిపత్రిలోని సంఘటనలే కారణమన్నారు. జగన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు బుధవారం విచ్చేసినప్పటికీ తాడిపత్రిలో ఏం జరుగుతుందోనని అధికారులతో అడిగి తెలుసుకోకపోవడం దుర్మార్గమన్నారు ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిదులనే పట్టించుకునే వారు కరువయ్యారని ఇక సామాన్యుల కష్టాలు ఈ ప్రభుత్వంలో తీర్చేవారు ఉన్నారా అన్న సందేహం కలుగుతుందన్నారు. జెసి ప్రభాకర్ రెడ్డి చేపడుతున్న నిరాహార దీక్షకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఇకనైనా ఈ వైసీపీ ప్రభుత్వన్ని మెడలు వంచి బుద్ధి చెప్పాలి అని పిలుపునిచ్చారు.



ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా కొండేపి మండలం నేన్నూరపాడు గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షులు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ 05 యూనిట్ 24 లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిప్పారెడ్డి కృష్ణారెడ్డి గారు సుమారు 70 హౌసెస్ ని కంప్లీట్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కూడా పాల్గొనడం జరిగింది.



రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు, తిరుపతి ఇంచార్జీ సుగుణమ్మ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ క్లస్టర్ 2 ఇంచార్జీ శ్రీనివాస్ అధ్యర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 5వడివిజన్ కొర్లగుంట లో జరిగింది. వార్డ్ ప్రెసిడెంట్ వార్డ్ మెంబర్‌లు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/



పోలీసు శాఖ, గ్రామ, వార్డు సచివాలయాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వేతనాలు చెల్లిస్తోంది. తమకు అవసరంలేని మిగతా 78 శాఖలను పూర్తిగా విస్మరించింది. ప్రజలను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం.
- సుగుణమ్మ, తిరుపతి మాజీ ఎమ్మెల్యే

## వైసిపి నేతలకు టిడిపి సవాల్: ఎంపీ సురేష్

- ఒక్క సెల్ఫీ కే రాద్ధాంతమా
- అభివృద్ధి పై చర్చకు సిద్ధం
- మీరు ఏ పార్టీ నో తేల్చుకోండి




కడప నగరా భివృద్ధిలో భాగంగా తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఒక్క సెల్ఫీ పెడితేనే వైసిపి నేతలు గిల గిల కొట్టుకుంటున్నా రని టిడిపి క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ ఎద్దేవా చేశారు. టిడిపి జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, టిడిపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి లో భాగంగా శ్రీనివాస్ రెడ్డి పాత బస్టాండ్ వద్ద నున్న బ్రిడ్జి పూర్తి చేశామని సెల్ఫీ పెడితే వైసిపి నేతలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళారని విమర్శించారు. డిప్యూటీ మేయర్ నిత్యనంద రెడ్డి, వైసిపి నేతలు వారి హయాంలో అభివృద్ధి చేశామని చెప్పుకునే ధైర్యం లేక కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేసిన పనుల గురించి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ముందు మీరు కాంగ్రెస్ పార్టీ నా లేక వైసిపి పార్టీ నా క్లారిటీ తెచ్చుకోవాలని సూచించారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : ఉమామహేశ్వరనాయుడు



అకాల వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంటల రైతులను తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. 26 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలంలోని సుగేపల్లి గ్రామంలో రైతు మఠం విరుపాక్షి సాగుచేసిన మామిడి తోట ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి నష్టం వాటిల్లడంతో బాధిత రైతుకు ఆత్మ స్థైరాన్ని కల్పిస్తూ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ బాధిత రైతు విరుపాక్షికి సుమారు15 లక్షలురూపాయలు అకాల వర్షానికి మామిడి తోట అంతా నష్టానికి గురి అయిందన్నారు. ఇంత పెద్ద స్థాయిలో నష్టం జరిగిన బాధిత రైతు తోటను ఏ ఒక్క అధికారి పరిశీలించకపోవడం ఈ వైసీపీలో రైతుల మీద ఉన్న శ్రద్ధ ఏమేరుకుందో అర్థమవుతుందన్నారు అది కూడా మంత్రి నియోజకవర్గం లో రైతులు ఇబ్బందులు పడుతున్న ముఖ్యంగా ఉద్యాన రైతులు నట్టేట మునిగిపోయిన ఏ ఒక్క అధికారి కానీ, ప్రభుత్వానికి గాని చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.

## ఇటీవల భారీ వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



ఇటీవల భారీ వర్షానికి, ఈదురు గాలుల వలన నష్టపోయిన రైతాంగాన్ని- ముఖ్యంగా మామిడి రైతులని ఆదుకోవాలని ఉద్యానవన శాఖ కమిషనర్ శ్రీధర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల చిత్తూరు జిల్లా వ్యాప్తంగా భారీగా గాలి వానతో కూడుకున్నటువంటి వర్షాలు వలన దాదాపు 5 వేల టన్నుల మామిడికాయలు రాలిపోయి. రైతులు కన్నీరు పెడుతున్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి మామిడి పంటను కాపాడినటువంటి రైతులు ఒక గాలివానకి లక్షలాది రూపాయల పంట నష్టపోవడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. 25 రూపాయలు పలకాల్సినటువంటి తోతాపురి కేవలం కిలో 5/- రూపాయలకి 6/- రూపాయలకి అమ్ముకోవాల్సినటువంటి పరిస్థితి వచ్చింది .కనీసం కూలీలు, రవాణా చార్జీలు కూడా గిట్టుబాటు కాలేక రైతాంగం పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయింది. ఈ పరిస్థితుల్లో రైతుల అప్పులు పాలు అయిపోయి ఉన్నారు. మండీలలో అప్పులు చేసి రైతులు పంట కాపాడినారు. గాలివానతో నష్టపోవడంతో తీవ్రమైనటువంటి ఆందోళన లో ఉన్నారు. గాలి వాన వలన నష్టపోయినటువంటి మామిడి రైతులను, అదేవిధంగా టమాటా, బీన్స్ ,బంతిపూలు, ఇతర హార్టికల్చర్ పంటల రైతాంగానికి పూర్తిగా అండగా నిలబడి, సహాయ సహకారాలు అందించాలని, కొత్తగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని, ఉచితంగా వారికి విత్తనాలు ,పురుగుల మందులు ,ఎరువులు అందించాలని తెలుగుదేశం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. ఉద్యానవన శాఖ కమిషనర్ శ్రీధర్‌ని కలిసిన వారిలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, మండల టిడిపి కార్యదర్శి మధు యాదవ్, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి జైపాల్‌లు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మర కొట్టాల వద్ద నుండి షాపింగ్ కాంప్లెక్స్‌లో తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి , టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూలీల కడుపు కొడుతున్న వైసిపి ప్రభుత్వం

- ఉపాధి లేక రోడ్డున పడుతున్న కుటుంబాలు



ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకాన్ని నీరుగారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీల కడుపు కొడుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి(ఇంచార్జ్) బత్యాల చంగల్ రాయుడు పేర్కొన్నారు. మంగళవారం నాడు రాజంపేట పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు బత్యాల విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనికి ఆహార పథకం నీరుగారిపోతోందని అన్నారు. 2014-15 సంవత్సరంలో ప్రారంభించబడిన ఈ పథకం లక్షల మంది నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచిందని. నేడు వైయస్సార్సీపి ప్రభుత్వం లో పనులు తగ్గించి 29.6 లక్షల జాబ్ కార్డులను తొలగించారని., తద్వారా 77.9 లక్షల కూలీలు ఉపాధి కోల్పోయారని తెలియజేశారు. అత్యధికంగా 2022-23 వ సంవత్సరంలో 7.9 శాతం జాబ్ కార్డులను తొలగించిన చరిత్ర వైకాపాదే నని అన్నారు.

ఇన్ని లక్షల మంది కూలీలను తొలగించినప్పటికీ పని దినాలను నమోదు చేయడం అనుమానించదగ్గ విషయమని ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ మేనేజర్ జి.చంద్రశేఖర్ ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన పథకాన్ని నీరుగారు స్తూ పనులను కుదించి, కూలీలను తొలగించడం దారుణమని, వాటిని వదిలిపెట్టి మద్యం అమ్మకాలు తగ్గాయని ముఖ్యమంత్రి చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

## అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలలో రాజకీయ పార్టీ కార్యక్రమాల ప్రచారం నిషేదం : మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ




ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల లో రాజకీయ పార్టీ కార్యక్రమాలు, ప్రచారాలు వంటివి నిషేదంగా వున్నాయని, కానీ వైకాపా పార్టీ నాయకులకు ఇవేమీ పట్టడం లేదని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. తిరుపతిలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుగుణమ్మ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో నేడు భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వైకాపా తమ ప్రభుత్వం సంభదించిన స్టిక్కర్లు ప్రచారం చేయడం విడ్డూరంగా వుందని, వీళ్ళు దేవుడికి అపచారం చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో సీనియర్ ఐఏఎస్ అధికారి వుంటే తిరుమలలో పరిపాలన బాగుండేదని, కానీ నేడు వున్న ఈవో ప్రభుత్వ అధికారులకు, నాయకులకు, ఎమ్మెల్యేల సేవలోనే వున్నారు.ప్రజలకు దేవుడి సేవ దూరం చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకుని భక్తులను పెడదోవ పట్టిస్తున్నారు. దళారులను ముందు పెట్టుకుని నాయకులే దొచేస్తున్నారన్నారు. ప్రజలే వీరికి బుద్ధి చెప్పేరోజు త్వరలోనే వస్తుంది.ఆలయ పరిసరాల్లో మాంసం,మద్యం విక్రయాలు నిషేధించాలి కానీ నేడు అవి జరగడం లేదు. దీని అంతటికీ జగనే కారణం. ఏపిలో ఆర్టీసీనీ ప్రభుత్వ పెద్దలు ఎంతమాత్రం ఆదుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



తాడిపత్రి లో మునిసిపల్ ఆఫీసులో చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు చేపట్టిన నిరవధిక దీక్షకు సంఘీభావం తెలిపిన శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, బుక్కరాయసముద్రం మండలం మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి తదితరులు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

రైతులకు సాగునీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన పులికనుమ రిజర్వాయర్, గురురాఘవేంద్ర ప్రాజెక్టు చేపల చెరువుగా మార్చేసి, బినామీలతో చేపల వ్యాపారం చేయిస్తున్నారు. ఈ అరాచాలకు ఎండగట్టడం కోసమే యువగళం. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# చంద్రన్న పాలనలోనే విద్యార్థులకు న్యాయం: నిమ్మల రామనాయుడు



టీడీపీ అందించిన పథకాలకు పేర్లు మార్చి విడతల వారీగా మోసపు బటన్లు నొక్కడం జగన్‌కి అలవాటుగా మారింది. వసతి దీవెన పథకం కింద ఐటీఐ విద్యార్థులకు రూ.10వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.20వేలు అమలు చేస్తానన్నారు. అంటే సరాసరి ఏడాది రూ.15వేలు చొప్పున హామీనిచ్చారు. వాస్తవానికి ఏడాదికి 2 దఫాలకు గాను కేవలం ఒక్క దఫా మాత్రమే అమలు చేస్తూ విద్యార్థులను నయవంచనకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే, నిమ్మల రామనాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. ఇప్పటి వరకు 4 ఏళ్లల్లో 8 సార్లకు బదులు కేవలం 4 సార్లు మాత్రమే అమలు చేశారు. మిగిలినవి ఎందుకు అమలు చేయలేదు జగన్ రాష్ట్రంలో ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇతరత్రా కోర్సుల్లో సుమారు 15లక్షల మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారని, వారికి సుమారు రూ.2,500 కోట్లు వసతి దీవెన కింద చెల్లించాలన్నారు. కానీ తొలి విడత కింద సగం నగదు విడుదల చేసి, రెండో సగం ఆపేస్తున్నారు. అంటే విద్యార్థుల వసతి దీవెనలో ప్రభుత్వం ఏటా రూ.1300 కోట్లు మిగుల్చుకుంటోంది. ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలు నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారన్నారు. దీనితో 1.7 లక్షల మంది చదివే పీజీ విద్యార్థుల్లో 80 శాతం మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్, వసతి దీవెన రద్దు చేయడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈ పథకం నిలిపివేతతో వారి ఉన్నత చదువుల కలను చెరిపివేశారని, ఏడాదికి 4 విడతలుగా అమలు చేస్తున్న ఫీజ్ రీయంబర్స్ మెంట్ 2021-22లో ఒక విడత, 2022-23లో 3 విడతల ఫీజ్ రీయంబర్స్ మెంట్ అమలు చేయలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ అమలు చేస్తే జగన్ 10 లక్షల మందికి కుదించారు. దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు మోసం చేశారు. కేంద్రం విడుదల చేసిన ఉన్నత విద్యపై జాతీయ సర్వే 2020-21 ప్రకారం 2016-17లో 2,54,650 మంది విద్యార్థులు రాష్ట్రంలో పీజీ చదవగా, 2020-21 నాటికి ఆ సంఖ్య 1,95,814కు తగ్గిపోయిందన్నారు. అంటే దాదాపు 58,836 మంది విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం చేశారు. టీడీపీ ప్రభుత్వం 4,923 మంది పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు విద్యార్థులను విదేశీ విద్య నిమిత్తం విదేశాలకు పంపగా జగన్ 4 ఏళ్లల్లో కేవలం 213 మందిని మాత్రమే విదేశాలకు పంపడం కంటితుడుపు చర్య కాదా అని ప్రశ్నించారు. హత్యల చరిత్ర జగన్‌ది కాగా అభివృద్ధి చరిత్ర చంద్రబాబుది. దోచుకో, తినుకో, పంచుకో చరిత్ర జగన్ బ్రేడ్ మార్క్ తన అవలక్షణాలను ఎదుటి వారికి అంటగట్టడం జగన్ నైజం అని ఆరోపించారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత: ఎంపీ రామ్మోహన్ నాయుడు



నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమని తద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం పోలాకి మండలం అక్కువరం గ్రామంలో శ్రీ అభయ అంజనేయ స్వామి రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మిక చింతన కొనసాగిన నాడు ఆయా గ్రామాలలో ప్రశాంతతతో పాటు ఐక్యమత్యం కూడా కలుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం



వడమాలపేటకు చెందిన టిడిపి అభిమాని వెంకటేశ్వర్లు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులార్పిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. నివాళులర్పించిన వారిలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న, నాయకులు మురళీరెడ్డి, రాధాకృష్ణ, మునిరత్నంలు పాల్గొన్నారు.

## దళితులకు సంక్షేమ పథకాలు రద్దుచేసిన ఘనత జగన్‌దే: దేవతోటి



జగన్ హయాంలో దళితులకు 27 సంక్షేమ పథకాలు రద్దుచేసి.. దళిత నాయకులు బట్టలు ఊడదీసుకునే స్థాయికి దిగజార్చిన విషయం నిజం కాదా అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. టీడిపి హయాంలో దళితులు సూటు బూటు వేసుకొని లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసే అవకాశాన్ని కల్పించింది చంద్రబాబే అని ఆయన అన్నారు. జగన్‌కు దళితులపై ఉన్నది కపట ప్రేమే అని అన్నారు. ఇక జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఆయనను ఎవరు నమ్మరని పేర్కొన్నారు. దళితులంటే జగన్‌కి ఓటు బ్యాంకు మాత్రమే కాదా ఎదేవా చేశారు.

# అభివృద్ధి పై చర్చకు సిద్ధం

## వైసిపి నేతలకు టిడిపి సవాల్



కడప నగరాభివృద్ధిలో భాగంగా తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఒక్క సెల్ఫీ పెడితేనే వైసిపి నేతలు గిల గిల కొట్టుకుంటున్నారని టిడిపి క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ ఎద్దేవా చేశారు. టిడిపి జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, టిడిపి నేతలతో కలిసి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిలో భాగంగా శ్రీనివాస్ రెడ్డి పాత బస్టాండ్ వద్ద నున్న బ్రిడ్జి పూర్తి చేశామని సెల్ఫీ పెడితే వైసిపి నేతలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళారని విమర్శించారు.
డిప్యూటీ మేయర్ నిత్యనంద రెడ్డి, వైసిపి నేతలు వారి హయాంలో అభివృద్ధి చేశామని చెప్పుకునే ధైర్యం లేక కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేసిన పనుల గురించి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ముందు మీరు కాంగ్రెస్ పార్టీనా లేక వైసిపి పార్టీ నా క్లారిటీ తెచ్చుకోవాలని సూచించారు.
ఈ నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో కడప నగరంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పుకోలేక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నాప్పుడు చేసిన అభివృద్ధినే వైసిపి అభివృద్ధిగా చెప్పుకోవడం కంటే దారుణమైన విషయం లేదన్నారు. వైసీపీ కడపలో ఏం అభివృద్ధి సాధించారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దర్శిలో పల్లెబాట నిర్వహించిన టిడిపి నాయకులు

ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో దర్శి మండలంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పల్లెబాట నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# యువత



ఆటోమేషన్, రోబోటిక్స్‌పైన పట్టు సాధిస్తే భవిష్యత్తు వారిదే. రోబోటిక్స్ ఇంజనీరింగ్ ప్రపంచంలోనే హైఎండ్ జాబ్‌గా ఉండబోతుంది. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్లే యువతకు చక్కటి ఉద్యోగ అవకాశాలుంటాయి.

హెల్త్ డెస్క్

## డ్రయర్లు వాడితే కొత్త సమస్యలు వచ్చినట్టే..



కాలేజీకు వెళ్లే అమ్మాయిలు లేదా ఆఫీసుకు వెళ్లే మహిళలు స్టైల్‌గా కనిపించడానికో లేక సమయాభావం వల్లనో జుట్టు త్వరగా ఆరాలని డ్రయర్లు వాడుతారు. అయితే వీటివల్ల అప్పటికప్పుడు జుట్టు ఆరిపోయి సమస్య పరిష్కారం అయిపోయినా అవి కొత్త సమస్యలు తెచ్చిపెడతాయి. అలాంటి ఉత్పత్తుల ద్వారా విడుదలయ్యే వేడి జుట్టుని మరింత బలహీనపరుస్తుంది. ఇక, తల దువ్వేటప్పుడు వెంట్రుకలు సగంలో తెగిపోవడం లేదా మొత్తానికి ఊడిపోవడం జరుగుతుంది. కాబట్టి డ్రయర్లు, కర్లర్స్, స్ట్రైయిటనర్స్ మొదలైన ఉత్పత్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

## పెప్లమ్ టాప్స్‌తో ట్రెండీ లుక్

మనలో చాలామందికి మార్కెట్లో వచ్చిన కొత్తరకం దుస్తుల్ని కొనేయడం అలవాటు. అవి తమకు నప్పుతాయా లేదా అని చూడకుండా కొనుగోలు చేస్తుంటారు. నిజానికి అన్నీ అందరికీ నప్పవు. కానీ పెప్లమ్ దుస్తులు మాత్రం ఇందుకు మినహాయింపు. ఇవి కాలేజీ పిల్లల నుంచి ఉద్యోగినుల వరకూ అందరికీ బాగుంటాయి. సన్నటి మెరుపు తీగలకే, బొద్దుగా ఉండే ముద్దు గుమ్మలకీ కూడా ఫేవరెట్గా ఉంటాయి. అటు గ్లామరస్‌గా, ఇటు ప్రొఫెషనల్‌గా కనిపించాలంటే పెప్లమ్ టాప్స్ ఉత్తమ ఎంపిక అంటున్నారు కాస్ట్యూమ్ డిజైనర్లు. మన ఆహార్యానికి నప్పే రకం ఎంచుకుని ప్రశంసలు కొట్టేయడమే తరువాయి. ఇవి ట్రౌజర్స్ ప్యాంట్లు, స్కిన్నీ జీన్స్, నేరో పెన్సిల్ స్కర్టుల మీదకు మరింత అందంగా కనిపిస్తాయి.



# చదువు

పబ్లిక్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా ప్రవేశాలకి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్: http://www.nihfw.org/లో చూడొచ్చు



## చదివేటప్పుడు స్మార్ట్‌ఫోన్లకు దూరంగా..

చదివేటప్పుడు ఫోను పక్కన కాకుండా మరో గదిలో పెట్టుకోవడమే మంచిది. నోటిఫికేషన్లు వచ్చిన మీ దృష్టి ఫోన్ మీదకు మళ్లుతుంది. స్నేహితులు ఫోన్ చేసినా, సందేశాలు పంపినా చదవడం మానేసి వాటి గురించే ఆలోచించడం మొదలుపెడతారు. అలాగే మీకు పరీక్షలు జరిగే తేదీల్లోనే స్నేహితులందరికీ జరగవు కదా. కొన్నిసార్లు వాళ్లు ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. వివిధ యాత్రల అనుభవాలతో వీడియోలూ పంపుతుంటారు. ఇవన్నీ మీ ఏకాగ్రతకు భంగం కలిగించొచ్చు. కాబట్టి స్మార్ట్‌ఫోన్లకు వీలైనంత దూరంగా ఉండటమే మంచిది. అలాగే చదువుకునేటప్పుడు అంతరాయం కలిగించొద్దని కుటుంబ సభ్యులకూ ఒక మాట చెప్పి ఉంచితే మంచిది.

హెల్త్ డెస్క్

## పబ్లిక్‌హెల్త్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా దరఖాస్తులు

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ 2023-24 విద్యా సంవత్సరానికి పబ్లిక్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా (పీజీడీపీహెచ్ఎం)లో ప్రవేశాలకి దరఖాస్తులు కోరుతోంది. అర్హత: గ్రాడ్యుయేట్/ పోస్ట్-గ్రాడ్యుయేట్ డిగ్రీ (మెడిసిన్, ఆయుష్, డెంటల్, నర్సింగ్, ఫార్మసీ, హెల్త్ సైన్సెస్, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, వెటర్నరీ/ లైఫ్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్, సోషల్ వర్క్, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్) లేదా తత్సమాన విద్యార్హత. హెల్త్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో పని అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం. ఎంపిక: అర్హతలు, సంబంధిత పని అనుభవం, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, ఇంటర్వ్యూల ఆధారంగా. దరఖాస్తుకు చివరి తేదీ: 16-06-2023. రూ.500 ఆలస్య రుసుముతో చివరి తేదీ: 23-06-2023.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

శ్రియా, శర్మన్ జోషి, ప్రకాష్‌రాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ స్కూల్'. పాపారావు బియ్యాల స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్‌ను మంగళవారం ముంబయిలో ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ విడుదల చేశారు.







3

ఆదిపురుష్ ట్రైలర్‌ను మే 3న లేదా మే 17న రలీజ్ చేస్తున్నట్లు సమాచారం. ఇందులో సినిమాటిక్‌గా తెలియని ఆదిపురుష్ ట్రైలర్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.



## 1200మంది ఫైటర్లతో 'గేమ్ ఛేంజర్' పోరాటం

రామ్‌చరణ్ కథానాయకుడిగా... శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. కియారా అద్వానీ కథానాయిక. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో జరుగుతోంది. ప్రధాన తారాగణంపై పతాక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. 1200 మంది ఫైటర్ల నేపథ్యంలో భారీ స్థాయిలో ఈ సన్నివేశాల్ని రూపొందిస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. 'గేమ్‌ఛేంజర్' చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్న రామ్‌చరణ్... ఆ వెంటనే కొత్త సినిమా కోసం రంగంలోకి దిగనున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందనున్న ఆ సినిమా సెప్టెంబరు నుంచి పట్టాలెక్కనుంది. ఇందులో రామ్‌చరణ్ ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడనున్నట్లు సమాచారం. క్రీడా నేపథ్యంలో సాగే ఈ సినిమా పీరియాడిక్ కథతో రూపొందనున్నట్లు సమాచారం.

## గ్రామీణ నేపథ్యంలో 'మంగళవారం'

అజయ్‌భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'మంగళవారం'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతున్నారు. ఈ సినిమాలో పాయల్‌రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మంగళవారం ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె శైలజ అనే యువతి పాత్రలో కనిపించనుంది. దర్శకుడు అజయ్‌భూపతి చిత్ర విశేషాలు తెలియజేస్తూ 1990లో గ్రామీణ నేపథ్యంలో జరిగే కథ ఇది. మన నేటివిటీతో కూడిన విభిన్న యాక్షన్ థ్రిల్లర్. రా అండ్ రగ్డ్‌గా ఉంటుంది. పాయల్‌రాజ్‌పుత్ పాత్ర కొత్త పంథాలో సాగుతుంది. తెరపై గుర్తుండిపోయే చిత్రమవుతుంది. ఇప్పటివరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించని జోనర్ ఇది. సినిమాలో 30 పాత్రలుంటాయి. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది అన్నారు. ఇప్పటికే 75 రోజులు షూటింగ్ చేశాము. వచ్చే నెలలో ఆఖరి షెడ్యూల్ జరుగుతుందని నిర్మాతలు తెలిపారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## రెజ్లర్ల ఆందోళనకు మద్దతు తెలిపిన రైతులు

లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్‌పై చర్యలు తీసుకోవాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. క్రీడాకారులకు పలువురు మద్దతు ప్రకటిస్తున్నారు. సోనిపట్‌కు చెందిన రైతుల బృందం క్రీడాకారులకు మద్దతు తెలుపుతూ.. జంతర్‌మంతర్‌కు బయలుదేరింది. బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకునే వరకు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చేది లేదని రైతు నాయకులు స్పష్టం చేశారు. సింఘు సరిహద్దుల్లో నిరసన తెలిపిన తరహాలోనే జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే క్రీడాకారులకు కాంగ్రెస్ మద్దతు తెలిపింది.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

రాజస్థాన్ x చెన్నై
జైపూర్- రా.7.30

# ముంబై ఓటమికి ఆ నాలుగు ఓవర్లే కారణం?



ఈ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ అంచనాలను అందుకోలేకపోతోంది. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం మూడింటిలోనే విజయం సాధించింది. మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై 55 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక అంతకుముందు పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడిపోయింది. ఈ రెండు పరాజయాలతో తమ బలహీనతలు బయటపెట్టుకుంది. టీ20ల్లో డెత్ ఓవర్లు(16-20) చాలా కీలకం. ఈ ఓవర్లలోనే గెలుపోటములు డిసైడ్ అవుతాయి. ప్రతి జట్టు ఈ సమయంలో బౌలింగ్ చేస్తున్నప్పుడు తక్కువ పరుగులు ఇవ్వాలనుకుంటుంది. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు గరిష్ఠ పరుగులను రాబట్టాలని చూస్తుంది. ఇక ఈ డెత్ ఓవర్లలో ముంబై బలహీనత బయటపడింది. వరుస రెండు మ్యాచ్‌లలోనూ భారీగా పరుగులు సమర్పించింది. పంజాబ్ మ్యాచ్‌లో చివరి నాలుగు ఓవర్లలో 85 పరుగులు ఇవ్వగా.. గుజరాత్ మ్యాచ్‌లో ఏకంగా 70 పరుగులు ఇచ్చింది. దీంతో 20 ఓవర్లలో 207గా మారింది. అంతేకాకుండా ముంబై బ్యాటింగ్‌లో చేతులెత్తేసింది. ఈ సీజన్‌కు ముంబై జట్టు డెత్ ఓవర్లకు మంచి ఫాస్ట్ బౌలర్లను కోల్పోయింది. జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా దూరం కాగా.. జోఫ్రా ఆర్చర్ ఫిట్‌నెస్ కష్టాలు ముంబైకి తలనొప్పిగా మారాయి. ఇక మిగతా బౌలర్లకు పెద్దగా అనుభవం లేదు. డెత్ ఓవర్లలో జట్టుకు రన్స్ ఆపా చేసే బౌలర్ల కొరత ముంబైలో స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి రోహిత్ సేనాంలో పరిష్కారం వెతుక్కోవాలి. ప్లే-ఆఫ్స్ చేరడం కష్టమే.